

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :173 | మంగళవారం అక్టోబర్ 13, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని

సీఈసీకి టాస్క్ ఇచ్చారు

- SIRతో ఓట్ల తొలగింపునకు కుట్ర చేస్తున్నారని సీఎం ఆరోపణ
- భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీకి టాస్క్ ఇచ్చారని వ్యాఖ్య
- యువత, నిరుద్యోగులు, పేదలే భాజపా లక్ష్యమని విమర్శ
- ఎన్నికల కమిషన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపణ
- ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గిందని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి

దిల్లీ:
రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఓటు హక్కు కల్పించడానికి SIR చేపట్టారని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజల ఓట్లను తొలగించడానికే దీనిని వినియోగిస్తున్నారని ఆరోపించారు. దిల్లీలో సీఎం మీడియాతో మాట్లాడారు.

"మోదీ తన అధికారం నిలబెట్టుకునేందుకు గతంలో ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్‌ట్యాక్స్ విభాగాలను వాడుకున్నారు. ఇప్పుడు వాటితో పని జరగడం లేదని.. ఎన్నికల కమిషన్‌ను వినియోగించుకుంటున్నారు. భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించేందుకు ప్రస్తుతం SIR ను తెచ్చారు. తమ వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు టాస్క్ ఇచ్చారు. ప్రధానంగా భాజపాను వ్యతిరేకించేది.. యువత, నిరుద్యోగులు, పేదలు. వీరి ఓట్లను తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్ చూస్తున్నారు. సీఈసీలో తప్పులు జరిగాయని మిగతా ఇద్దరు ఈసీలు వ్యతిరేకించారు. జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి అధికారిని తొలగించేందుకు మోదీకి అభ్యంతరం ఏమిటి?"

"సర్ ప్రక్రియ జరగని రాష్ట్రాల్లో భాజపా ఓడిపోయింది. ఈ ప్రక్రియ జరిగిన బిహార్, బెంగాల్‌లో భాజపా గెలిచింది. దేశంలో జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య కూడా పెరగాలి కదా.. మరి ఎందుకు తగ్గింది?" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

విపక్షాల మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు

- సీఈసీ రాజీనామాకు ఇండియా కూటమి డిమాండ్
- రాహుల్ నేతృత్వంలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ'
- సుప్రీంకోర్టులో రాహుల్ తరఫున పిటిషన్
- పిటిషన్‌పై సీజేఐని కలిసేందుకు నిరాకరణ



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండును మరింత బలంగా వినిపిస్తూ సుప్రీంకోర్టు వరకు మార్చ్‌కు పిలుపునిచ్చింది విపక్ష ఇండియా కూటమి. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రతిపక్ష నేతలు ఈ ర్యాలీ చేపట్టారు. వీరి మార్చ్‌ను పోలీసులు అడ్డుకున్నారు.

'మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరుతో విపక్ష ఎంపీలు, నేతలు ఈ ర్యాలీ చేపట్టారు. ఓటు చోరీ అంశంతో పాటు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు లో స్వయంగా పిటిషన్ దాఖలు చేసేందుకు రాహుల్ బృందం బయల్దేరింది. విపక్ష నేతలు ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, తేజస్వీ యాదవ్, అఖిలేశ్ యాదవ్, సుప్రియా సూలే, సంజయ్ రౌత్, శశి థరూర్, సచిన్ పైలట్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ఇందులో పాల్గొన్నారు.
వీరికి మద్దతుగా వేలాది మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే, భగవాన్ దాస్ రోడ్డు వద్ద బారికేడ్లు పెట్టి విపక్ష నేతలను నిలువరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



- ఎల్‌నినోపై రాజకీయాలు తగదు: తుమ్మల

- కరువు సమస్యలను స్వలాభానికి వాడుకుంటున్న ప్రతిపక్షాలు
- తక్కువ కాలంలో పండే ఆరుతడి పంటలు సాగు చేయాలి
- సబ్సిడీపై ఆరుతడి విత్తనాల పంపిణీ
- యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలని సూచన



ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు: సుప్రీం కోర్టు

బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు నింపాల్సిన ఫారం-6 లో తాము ఎలాంటి సవరణలనూ ఆమోదించలేదని స్పష్టం చేసింది. తాము బిహార్ సర్‌కు సంబంధించిన తీర్పు వెలువరించినప్పుడు అందులో కొత్త ఫారం-6 లేదని పేర్కొంది.



దసరా ఎఫెక్ట్..

ఆర్టీసీలో రికార్డు స్థాయిలో ప్రయాణాలు

- » టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో కొనసాగుతున్న దసరా రద్దీ
- » ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా అదనపు బస్సులు
- » ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడాలి: ఆర్టీసీ ఎండీ

హైదరాబాద్:
దసరాను పురస్కరించుకుని ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నడుపుతున్న ప్రత్యేక బస్సు సర్వీసులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దసరా రద్దీ నిర్వహణ, అదనపు బస్సుల ఆపరేషన్లపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి సోమవారం అధికారులతో జూమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

- ఏ1 నిందితుడిగా పేరు తొలగించాలని విజ్ఞప్తి
- అవినీతి నిరూపించలేకపోయారని కేటీఆర్ వాదన
- వచ్చే నెలకు విచారణ వాయిదా వేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్:
నాంపల్లి ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ వేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో ఏ1 గా చార్జ్‌షీట్‌లో తన పేరును తొలగించాలంటూ పేర్కొన్నారు. నిందితుల జాబితా నుండి తన పేరు తప్పించాలన్నారు. తాను అవినీతి చేసినట్లు ఏసీబీ అధికారులు నిరూపించలేకపోయారని కనుక ఈ కేసు నుండి తనను తప్పించాలని కోరుతూ కేటీఆర్ పిటిషన్ వేశారు.
ఈ పిటిషన్ విచారణను నాంపల్లి కోర్టు విచారణను వచ్చే నెల కు వాయిదా వేసింది.కాదా ఇదివరకే ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఏసీబీ కోర్టు A1 నిందితుడిగా చేర్చింది. ఈ కేసులో ఇప్పటికే కేటీఆర్



'నో' చెప్పారా.. మీ ఖాతాలో నగదు మాయం: సజ్జనార్

హైదరాబాద్:
సైబర్ మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. 'నో' అని ఒక్కసారి రిప్లై ఇచ్చినా ఖాతా ఖాళీ అయ్యే ప్రమాదముందని చెప్పారు. ఓటీపీలు చెప్పకపోయినా.. లింకులపై క్లిక్ చేయకపోయినా నగదు మాయమయ్యేలా సరికొత్త సైబర్ మోసాలు వెలుగులోకి వస్తున్నట్లు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. కేవలం వాట్సప్ సందేశాలతోనే, ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్‌తో కేటుగాళ్లు క్షణాల్లో సొమ్ము స్వాహా చేస్తున్నారని తెలిపారు.
2 లో



భారత్--వెస్టిండీస్ మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తి

- 408 సీసీ కెమెరాలు, 2 డ్రోన్లతో నిఘా
- మహిళల భద్రతకు 8 షీ టీమ్స్
- 40 వేల మంది ప్రేక్షకులు వచ్చే అవకాశం
- 8 వేల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం
- ఫేక్ టికెట్లపై ప్రత్యేక నిఘా
- మెట్రో, ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలని సూచన

జగన్ ఓటమికి ఈసీ వ్యవహారశైలే కారణం: కోమటిరెడ్డి

- జగన్ సంక్షేమ పాలన అందించినా ఓటమి ఎందుకు?
- ఎన్నికల ఫలితాలపై మంత్రి సంచలన వ్యాఖ్యలు
- ఏపీలో ఏం జరిగిందో ఆలోచించాలన్న కోమటిరెడ్డి



హైదరాబాద్ :
గత సార్వత్రిక ఎన్నికల ఫలితాలు, ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఓటమికి సంబంధించిన విషయాలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రజారంజక పాలన అందించారని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, అలాగే రైతన్నలకు అండగా నిలిచారని కోమటిరెడ్డి గుర్తుచేశారు. సీఎంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు అందినప్పటికీ, ఎన్నికల్లో వైఎస్ జగన్ ఓటమి చవిచూడటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'అన్ని సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్ ఎందుకు ఓడిపోయారు?

ఏసీబీ వలలో అబ్దుల్లాపూర్‌మెట్ సర్వేయర్, తహసీల్దార్



అబ్దుల్లాపూర్‌మెట్:
రంగారెడ్డి జిల్లాలో రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు ఏసీబీకి చిక్కారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల సర్వేయర్ శ్రీనివాసులు, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డిని అవినీతి నిరోధకశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లేఅవుట్ జాయింట్ ఇన్‌స్పెక్టర్ సర్వే నివేదిక కోసం రూ.30 లక్షలు డిమాండ్ చేయగా.. రూ.20 లక్షలకు ఒప్పందం కుదిరింది. సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి నివాసాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.



నిరుద్యోగులకు 'పొంగులేటి శీనన్న యువనేస్తం'.. ఏడాది పాటు రూ.40 వేల విలువైన ఫ్రీ కోచింగ్!

ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు సహాయం అందించే లక్ష్యంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక పథకాన్ని ప్రవేశపెట్టారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 13, 2026

విపక్షాల మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు

మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు..

మరోవైపు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిటిషన్ దాఖలు చేసింది. రాహుల్ గాంధీ ర్యాలీలోనే ఆగిపోవడంతో న్యాయస్థానానికి రాలేకపోయారు. దీంతో ఆయన తరఫున న్యాయబృందమే పిటిషన్ దాఖలు చేసింది.

అంతకుముందు, 'ఓట్ల చోరీ' అంశాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌వద్ద లేవనెత్తాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విజ్ఞాపన పత్రం సమర్పించేందుకు తమకు సమయం ఇవ్వాలని సీజేఐని అభ్యర్థించింది. అయితే, ఇందుకు సీజేఐ తిరస్కరించారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న అంశాన్ని విపక్షాలతో చర్చిస్తే.. అది చట్టవిరుద్ధమే అవుతుందని జస్టిస్ సూర్యకాంత్ విపక్షాలకు లేఖ రాశారు.

ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు: సుప్రీం కోర్టు

మొదటిపేజీ తరువాయి

రికార్డుల్ని తమకు సమర్పించినప్పుడు ఆ మార్పుల్ని ఎవరు చేశారో పరిశీలించి, తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కొత్త ఫారం డిక్లరేషన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం ఉందంటూ ఎన్నికల సంఘం చేసిన ప్రకటనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తప్పుబట్టింది.

చట్టబద్ధమైన నిబంధనలు సవరించకుండా ఫారం-6 లో ఎన్నికల సంఘం మార్పులు చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అంతటితో ఆగకుండా అందరినీ నమ్మించేందుకు ఆ ఫారాన్ని సుప్రీంకోర్టు ఆమోదించినట్లు సెప్టెంబరు 26న తప్పుడు ప్రకటన జారీ చేసిందని ఆరోపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

భారత్--వెస్టిండీస్ మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి

పండుగ వేళ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సర్వీసులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ దసరా సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ రికార్డు స్థాయిలో సర్వీసులను నడుపుతూ మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించింది. గత ఏడాది (2025) దసరా తొలి మూడు రోజుల్లో 922 అదనపు బస్సులను నడపగా... ఈ ఏడాది అక్టోబర్ 9, 10, 11 తేదీలలో గతంతో పోలిస్తే 495 బస్సులు అదనంగా, అంటే మొత్తం 1,417 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా దసరా పండుగ వేళ మహిళలకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.

గత ఏడాది దసరా సమయంలో రోజుకు సగటున రూ. 13.02 కోట్లు ఆదా కాగా, ఈ ఏడాది దసరా రద్దీ సమయంలో మహిళలు రోజుకు రూ. 13.73 కోట్ల మేర ఆదా చేసుకోగలినట్లు ఆర్టీసీ ప్రకటించింది.పండుగ ముందు రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వంత ఊర్లకు ప్రయాణమయ్యే వారి కోసం ఈ నెల 15, 16, 17 తేదీల్లో కూడా రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని అధికారులను ఎండీ వై. నాగిరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ ప్రత్యేక బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం యథావిధిగా అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ కోసం www.tgsrtcbus.in వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని, ఇతర వివరాలు మరియు ప్రయాణ సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని సూచించారు.

ఉప్పల్‌లో మ్యాచ్.. 8 షీ టీమ్స్ అందుబాటులో ఉంటాయి

మొదటిపేజీ తరువాయి

టీమిండియా- వెస్టిండీస్ మధ్య నాలుగో టీ20 మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో బుధవారం జరిగే ఈ మ్యాచ్‌కు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియాకు వివరించారు.

"పద్నాలుగో తారీఖున ఇండియా- వెస్టిండీస్ టీ20 మ్యాచ్ ఉంది. ఇందుకోసం 2200 మంది పోలీసులతో బందోస్తు ఏర్పాటు చేశాము. స్టేడియం చుట్టూ నాలుగు వాచ్ టీమ్స్ ఉంటాయి.

408 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తాము. మరోవైపు.. సోషల్ మీడియా లో ఫేక్ టికెట్ల వ్యవహారంపై కూడా నిఘా పెట్టాము. ఫేక్ టికెట్ లింక్‌పై అవగాహన కల్పిస్తాం. ఈ మ్యాచ్‌కు సుమారుగా నలభై వేల మంది వచ్చే అవకాశం ఉంది.

పార్కింగ్ కోసం 8 వేల వాహనాలు పట్టేలా ఏర్పాట్లు చేశాము. ఆటగాళ్లు బంజారాహిల్స్ నుంచి ఉప్పల్ స్టేడియానికి వస్తారు. ఇక మహిళల భద్రతకు మేము అధిక ప్రాధాన్యత ఇస్తాం. ఎనిమిది షీ టీమ్స్ బృందాలు మఫ్టీలో ఉంటాయి. మ్యాచ్‌కు వచ్చే వాళ్లు ఆర్టీసీ, మెట్రో సేవలను ఉపయోగించుకోవాలి. మ్యాచ్‌కు రెండు గంటల ముందు నుంచే స్టేడియంలోకి అనుమతి ఇస్తాము" అని సీపీ సుమతి తెలిపారు.

'నో' చెప్పారా.. మీ ఖాతాలో నగదు మాయం: సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

బ్యాంకు ఖాతా నుంచి నగదు డెబిట్ అయ్యిందంటూ గుర్తు తెలియని నంబర్ల నుంచి నకిలీ సందేశాలు పంపించి, లావాదేవీ చేయకపోతే 'నో' అని రిప్లై ఇవ్వాలని అడుగుతారని, ఆ సందేశాలకు స్పందించగానే మాల్‌వేర్ స్క్రిప్ట్‌లు యాక్టివేట్ అయ్యి.. మొబైల్ హ్యాకర్ల నియంత్రణలోకి వెళ్లే అవకాశముందని చెప్పారు.

ఇటీవల చార్టర్డ్ అకౌంటెంట్ ఖాతా నుంచి రూ.లక్ష మాయమయ్యాని, అందుకే అందరూ అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ సూచించారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే బ్యాంకు లావాదేవీల సందేశాలకు ఎస్, నో అంటూ ఎలాంటి సమాధానమివ్వొద్దని సూచించారు. ఖాతాలో నగదు తగ్గిందన్న సందేశం వస్తే.. అధికారిక బ్యాంకు యాప్‌లో స్టేట్‌మెంట్ తనిఖీ చేసుకోవాలని, ఇంకా అనుమానముంటే అధికారిక కస్టమర్ కేర్‌నే సంప్రదించాలని కోరారు. సైబర్ మోసం వల్ల డబ్బు పోగొట్టుకున్నట్లయితే 1930కి కాల్

నిరుద్యోగులకు 'పొంగులేటి శీనన్న యువనేస్తం'.. ఏడాది పాటు రూ.40 వేల విలువైన ఫ్రీ కోచింగ్!

మొదటిపేజీ తరువాయి

'పొంగులేటి శీనన్న యువనేస్తం' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఒక్కో అభ్యర్థికి సుమారు రూ.40 వేల విలువైన ఆన్‌లైన్ కోచింగ్‌ను ఏడాది పాటు ఫ్రీగా అందించనున్నట్లు ప్రకటించారు. ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం అమలుకానుంది.

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభవార్త అందించారు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఏడాది పాటు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు ' పొంగులేటి శీనన్న యువనేస్తం ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. తన సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఒక్కో అభ్యర్థికి సుమారు రూ.40 వేల విలువైన శిక్షణను ఉచితంగా అందించడం ఈ పథకం ప్రత్యేకత. అర్హులైన యువత కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎంతోమంది యువత రోజూ కష్టపడి చదువుతున్నారు. అయితే.. కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకోవడం ఖరీదైన వ్యవహారం కావడంతో అది అందరికీ సాధ్యం కావడం లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన అభ్యర్థులు నాణ్యమైన శిక్షణ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండా ఇంటి వద్దే చదువుకుంటున్నారు.

ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని యువతకు ఆర్థిక భారం లేకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో 'పొంగులేటి శీనన్న యువనేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా వెనుకబడిపోకూడదనే లక్ష్యంతో ఈ చొరవ తీసుకున్నట్లు తెలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణతో పాటు వివిధ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా శిక్షణ అందించనున్నారు.

ప్రధానంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పరీక్షలతోపాటు.. పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై), కానిస్టేబుల్ నియామక పరీక్షలు.. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ఉద్యోగ పరీక్షలు.. ఫారెస్ట్ శాఖ నియామక పరీక్షలు.. రైల్వే ఉద్యోగ పరీక్షలు.. బ్యాంకింగ్ పోటీ పరీక్షలు.. డీఎస్సీ ఉపాధ్యాయ నియామక పరీక్షలను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ కోచింగ్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో సబ్జెక్టుల వారీగా డిజిటల్ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఏడాది పాటు కోచింగ్‌తోపాటు పరీక్షల సన్నద్ధతకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

పొంగులేటి స్వరాజ్యం-రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ (పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో ప్రముఖ కోచింగ్ సంస్థ ఆర్‌సీ ఎగ్జామ్స్ భాగస్వామ్యంతో ఈ 'పొంగులేటి శీనన్న యువనేస్తం' కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ విధానం, అర్హతలు, కోచింగ్ ప్రారంభ తేదీలు, తరగతులను వీక్షించే విధానం వంటి వివరాలను అధికారిక పోర్టల్‌లో పరిశీలించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అధికారిక వెబ్‌సైట్ (https://psryuvanestham.in)ను సందర్శించి అందులో సూచించిన విధంగా వ్యక్తిగత వివరాలను నమోదు చేయాలని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ముందు అర్హతలు, అవసరమైన పత్రాలు, శిక్షణకు సంబంధించిన షరతులను జాగ్రత్తగా చదవాలని.. ఉచిత కోచింగ్ పేరుతో ఎవరైనా అనధికారికంగా డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన ప్రణాళిక, క్రమబద్ధమైన చదువు, నిరంతర సాధన, నాణ్యమైన మార్గదర్శకత్వం అవసరం. ఏడాది పాటు ఆన్‌లైన్ శిక్షణ అందుబాటులోకి వస్తే కోచింగ్ ఖర్చులను భరించలేని అభ్యర్థులకు కొంతమేర ఉపశమనం కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇంటి వద్ద నుంచే డిజిటల్ తరగతులు వినియోగించుకునే వీలు ఉంటే గ్రామీణ ప్రాంతాల యువతకూ ప్రయోజనం చేకూరుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 'పొంగులేటి శీనన్న యువనేస్తం' ద్వారా అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో సాధన చేస్తే తమ ఉద్యోగ లక్ష్యాల దిశగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని విద్యా నిపుణులు చెబుతున్నారు.

ఢిల్లీని విడిచి వెళ్లొద్దు.. తెలంగాణ కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ కీలక ఆదేశాలు

ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనల నేపథ్యంలో తెలంగాణ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ కీలక సూచనలు చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఢిల్లీని విడిచి వెళ్లవద్దంటూ నేతలకు సూచించారు. ఎన్నికల సంఘం పనితీరు, ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలు, నిరసనల వేళ.. కీలక ఆదేశాలు ఇచ్చారు. ఢిల్లీలో పోలీసులతో ఉద్రిక్తత, తొక్కిసలాటలో తెలంగాణ నేతలకు స్వల్ప గాయాలు అయ్యాయి.



దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘం పనితీరును నిరసిస్తూ ఇండియా కూటమి చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తదుపరి సమాచారం ఇచ్చేవరకు ఢిల్లీని విడిచి హైదరాబాద్, తమ సొంత ప్రాంతాలకు వెళ్లవద్దని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేస్తున్న వేళ.. తెలంగాణ రాష్ట్ర నేతలంతా అందుబాటులో ఉండాలని నాయకత్వం సూచించినట్లు సమాచారం.

ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇండియా కూటమి నేతలు ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై విమర్శలు చేస్తూ, ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ఈ నిరసనలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉండటంతో తెలంగాణ నుంచి ఢిల్లీకి వెళ్లిన నాయకులు అక్కడే ఉండాలని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు సూచించారు. మరోవైపు.. ఇండియా కూటమి ర్యాలీ సందర్భంగా సోమవారం రోజున ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనకారులను పోలీసులు అడ్డుకునే క్రమంలో లాఠీఛార్జ్, తొక్కిసలాట చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో కొందరు నాయకులు కిందపడటంతో వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ ఘటనలో గాయపడ్డారు.

ఈ పరిణామాల నేపథ్యంలో నిరసనల్లో పాల్గొంటున్న రాష్ట్ర నాయకుల భద్రత, వారి అందుబాటు అంశాలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇక.. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు వేదికగా చేసుకున్నారు. గతంలో ఓటు హక్కును విస్తరించేందుకు ఉపయోగించిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఇప్పుడు ఓట్ల తొలగింపునకు ఉపయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారంటూ విమర్శలు చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం గతంలో సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుందని.. ఇప్పుడు ఎన్నికల సంఘం ద్వారా ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం జరుగుతోందని రేవంత్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల సంఘం నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని.. ఓటర్ల జాబితాల్లో మార్పులు ఎందుకు జరుగుతున్నాయనే అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగ నిర్మాణం ద్వారా ప్రజలకు లభించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాలపై ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ఓటర్ల సంఖ్య, ఓట్ల తొలగింపుపై పలు ప్రశ్నలు ఉన్నాయని పేర్కొంటూ.. పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగించారనే ఆరోపణలు చేశారు. ఈ గణాంకాలు.. వాటి వెనుక ఉన్న కారణాలు ఎన్నికల సంఘం అధికారిక వివరాలతో పోల్చి పరిశీలించాల్సిన అంశాలు. ఓటర్ల జాబితాల సవరణలో అర్హులైన పౌరుల పేర్లు తొలగిపోకుండా చూడాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రస్తుత రాజకీయ పరిణామాలు, నిరసన కార్యక్రమాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనే ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా.. పార్టీ నాయకత్వం నుంచి తదుపరి సూచనలు వచ్చే వరకు ఢిల్లీ నుంచి తిరుగు ప్రయాణం చేయవద్దని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ చేపట్టిన నిరసనలు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయా అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ నేతలు ఢిల్లీలో ఎంతకాలం ఉండనున్నారు.. అనే అంశాలపై తదుపరి పరిణామాలు కీలకం కానున్నాయి.

జగన్ ఓటమికి ఈసీ వ్యవహారశైలే కారణం: కోమటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఏపీలో అసలు ఏం జరిగిందనే అంశంపై ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి' అని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎన్నికల సంఘం పాత్రపై చర్చ

గత ఎన్నికల్లో వైఎస్ జగన్ ఓటమికి ప్రధాన కారణం ఎన్నికల సంఘం వ్యవహారశైలేనని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలైనప్పటికీ, ఎన్నికల సరళి, ఫలితాల మధ్య పొంతన లేకపోవడం వెనుక వ్యవస్థల ప్రభావం ఉందనే కోణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఎల్‌నినోను రాజకీయ స్వలాభం కోసం వాడుతున్నారు.. తుమ్మల

మొదటిపేజీ తరువాయి

ఎల్.నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అ?న్నారు. ప్రతిపక్షాలు ఈ కరువు సమస్యలను వారి రాజకీయ స్వలాభం కోసం వాడుకుంటున్నాయని ఆరోపించారు. ఈ రోజు సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్లు, రైతుల సదస్సు నిర్వహించారు.రైతులకు అధికారులు వాస్తవ పరిస్థితులను వివరించాలని. ఆరు తడి పంటలు, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని మంత్రి పేర్కొన్నారు. ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై అందచేస్తున్నామని రైతులు ఈ యాసంగిలో వరి పంటకు దూరంగా ఉండాలని సూచించారు.

ఐదేళ్ల చిన్నారిని చంపిన నిందితుడిని ఉరితీయండి.. డీసీపీ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత



బొల్లారంలో ఐదేళ్ల చిన్నారిని హత్య చేసిన నిందితుడిని ఉరితీయాలంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, కాలనీ వాసులు డీసీపీ ఆఫీస్ వద్ద నిరసన చేపట్టడం సంచలనంగా మారింది. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గతంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసిన విక్రమ్‌ను.. పక్కా ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ చిన్నారిని కిడ్నాప్ చేసి రూ.20 లక్షలు డిమాండ్ చేయాలనే ఉద్దేశంతోనే ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఇక.. భయంతో ఆ చిన్నారిని చంపేసి.. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోని నీటి సంపులో పడేసినట్లు పేర్కొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఐదేళ్ల చిన్నారి అరేలియా మోజెస్ హత్య ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. చిన్నారిని దారుణంగా హత్య చేసిన నిందితుడు విక్రమ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, విల్లా ఆర్కిడ్ గేటెడ్ కమ్యూనిటీ వాసులు సికింద్రాబాద్ డీసీపీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. నిందితుడిని తమకు అప్పగించాలని.. వెంటనే ఉరిశిక్ష విధించాలని నినాదాలు చేశారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లేందుకు కొందరు ఆందోళనకారులు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఎస్ఐఆర్ పేరుతో ఓట్-చోరీకి మోడీ, షా, జ్ఞానేష్ కుట్ర

ఇది మరో స్వాతంత్ర్య పోరాటం

'సైమన్ గో బ్యాక్' స్ఫూర్తితో 'జ్ఞానేశ్ గో బ్యాక్' ఉద్యమం

మైనారిటీ, దళిత, గిరిజన, పేదల ఓట్ల తొలగింపునకు యత్నం

ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ నేతృత్వంలో తీవ్ర పోరు

ఆయనతో కలసి కదం తొక్కాలి

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ఢిల్లీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం దిశానిర్దేశం



హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

దేశ ప్రజల ఓటు హక్కును కాపాడుకునేందుకు జరుగుతున్న పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకత్వంలో ఈ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వేచ్ఛ, స్వపరిపాలన కల్పించేందుకు ఆనాడు కాంగ్రెస్ నాయకులు పోరాడారని, ఇప్పుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేందుకు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీఎం తెలిపారు. ఓటు బచావో.. దేశ్ బచావో ఆందోళనలో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఆనాడు స్వాతంత్ర్యం కోసం 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం సాగిందని, ఇప్పుడు ఓటు హక్కును కాపాడుకునేందుకు 'జ్ఞానేశ్ గో బ్యాక్', 'ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందని సీఎం అన్నారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని సీఎం ఆరోపించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో లాలా లజపతిరాయ్, భగత్‌సింగ్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల త్యాగాలు చిరస్మరణీయమని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. 'సైమన్ గో బ్యాక్' ఉద్యమ సమయంలో లాలా లజపతిరాయ్ లాఠీచార్జీలో తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎందరో నాయకుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు ఓటు అనే శక్తిమంతమైన ఆయుధాన్ని అందించిందన్నారు. రాజరిక, కుటుంబ పాలనలకు ముగింపు పలికి ప్రజల చేతిలో అధికారం పెట్టడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషించిందని సీఎం తెలిపారు. పేదలు, దళితులు, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించడం ద్వారా అంబేద్కర్ సమానత్వానికి బాటలు వేశారని సీఎం కొనియాడారు.

గతంలో ఓటు హక్కు కల్పించేందుకు ఎస్ఐఆర్

గతంలోనూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 1950లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు లేని వారికి ఓటు హక్కు కల్పించారని సీఎం గుర్తు చేశారు. దేశ విభజన సమయంలో ప్రజలు ఎక్కడ స్థిరపడ్డారు? ఎవరు ఏ ప్రాంతానికి వెళ్లారు? అనే వివరాలను గుర్తించాల్సిన అవసరం కూడా అప్పట్లో ఏర్పడిందని పేర్కొన్నారు. తర్వాత ఇందిరాగాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వాల కాలంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని గుర్తు చేశారు. అయితే, గతంలో ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన వారిని చేర్చడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టేవారని అన్నారు. ఇప్పుడు మోదీ, అమిత్ షాల పాలనలో మాత్రం ఇప్పటికే ఓటు హక్కు ఉన్నవారి పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీఎం మండిపడ్డారు. గతంలో ఈ ప్రక్రియను ప్రజలకు మేలు చేసే చర్యగా చూశారని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం దాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ అధికారానికి అడ్డుగా ఉన్న రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కోటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని, ఇప్పుడు వాటితో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని సీఎం విమర్శించారు. ఈసీఐ ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి మోదీ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని నడిపిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని అన్నారు. అలాంటి సంస్థను రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సీఎం హితవు పలికారు. ఎన్నికల సంఘం విశ్వసనీయత దెబ్బతింటే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

పారదర్శకత కోసమే నాడు ఎన్నికల సంఘంలో మార్పులు

గతంలో ఎన్నికల సంఘం ఒక్క కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే, ఈ సంస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రిగా పి.వి.నరసింహారావు ఉన్న సమయంలో ముగ్గురు కమిషనర్ల విధానాన్ని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గతంలో ఎన్నికల కమిషనర్ల నియామకంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చేవారని తెలిపారు. ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన ప్రతిపక్ష నేత భాగస్వామ్యంతో నియామక ప్రక్రియ సాగేదన్నారు. మోదీ ప్రభుత్వం 2023లో ఈ విధానాన్ని మార్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చారని ఆరోపించారు. నిర్ణయాలను తమకు అనుకూలంగా తీసుకునేందుకే ఈ మార్పులు చేశారని సీఎం మండిపడ్డారు. ఎన్నికల కమిషనర్ల నియామకంలో నిష్పక్షపాతానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జ్ఞానేశ్‌తో ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల తొలగింపునకు అవకాశం కల్పిస్తున్నారని సీఎం ఆరోపించారు.

దళితులు, గిరిజనులు, పేదల ఓట్లే లక్ష్యమా?

దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజల ఓటు హక్కులను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశ యువత ఓట్లను తొలగించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని సీఎం మండిపడ్డారు. సోషల్ మీడియాలో బీజేపీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారిని లక్ష్యంగా చేసుకుని వారి ఓటు హక్కులను తొలగించే యోచనలో ఉందని సీఎం విమర్శించారు. ఈ ప్రమాదాన్ని తొలుత గుర్తించి దేశ ప్రజల దృష్టికి తీసుకొచ్చింది రాహుల్ గాంధీయేనని సీఎం వెల్లడించారు. మొదట్లో ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై తగినంతగా దృష్టి పెట్టలేదని, తాజా పరిణామాలతో పరిస్థితి తీవ్రత అందరికీ అర్థమవుతోందన్నారు. ప్రతిపక్ష పార్టీలే కాకుండా అధికార పక్షంలో ఉన్నవారు కూడా ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి వంటి వారు ఈ అంశంపై గొంతెత్తడమే ఇందుకు సంకేతమని సీఎం వ్యాఖ్యానించారు.

మోదీ, అమిత్ షాల మౌనం ఎందుకు?

జ్ఞానేశ్ కుమార్ నియామకంలో ఎలాంటి కుట్ర లేదని మోదీ, అమిత్ షాలు భావిస్తే, ఆయనను తొలగించాలనే డిమాండ్లపై ఎందుకు స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వారు ఎందుకు అండగా నిలుస్తున్నారో సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు చేపడితే ఎందుకు అడ్డుకుంటున్నారని, నిరసనలను ఎందుకు అణచివేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఢిల్లీలో భారీగా పోలీసులను ఎందుకు మోహరిస్తున్నారో వివరించాలన్నారు. జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న చర్యల వల్ల రాజకీయంగా లబ్ధి పొందుతున్నది బీజేపీ మాత్రమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీకి కొంతమేర బలం ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీ విజయాలకు ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు కూడా కారణమనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీఎం డిమాండ్ చేశారు.

జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతాయి?

2014లో నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానమంత్రి పదవికి పోటీ చేసిన సమయంలో దేశంలో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2019లో ఈ సంఖ్య సుమారు 91 కోట్లకు, 2024 ఎన్నికల నాటికి సుమారు 97 కోట్లకు చేరిందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. 2026లో ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఈ తొలగించే ఓట్ల సంఖ్యను 20 కోట్లకు పెంచే కుట్ర ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. 2014లో దేశ జనాభా ఎంత? ప్రస్తుతం ఎంత? అనే వివరాలను పరిశీలించాలన్నారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య తగ్గడానికి కారణమేంటని సీఎం ప్రశ్నించారు. జనాభా పెరిగితే ఓటర్ల సంఖ్య పెరగాలా? తగ్గాలా? అన్నది సాధారణ ప్రశ్ననని, దీనికి ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

ఓటు ఉన్నవారు.. లేనివారంటూ రెండు వర్గాలా?

దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేనివారనే రెండు వర్గాలను సృష్టించే పరిస్థితి ఏర్పడుతోందని
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను శ్రీమంతులు, పేదలు అనే వర్గాలుగా విడదీసి, పేదల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆరోపించారు. సంపన్నులు బీజేపీకి మద్దతుగా ఉంటారని, పేదలు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉంటారనే రాజకీయ లెక్కలతో ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఓటు హక్కును తొలగించడం ద్వారా కొన్ని వర్గాల ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు ప్రతి పౌరుడికీ అందాలని, పేదలు, దళితులు, గిరిజనులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు ఉండాలని స్పష్టం చేశారు.

రాహుల్ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం

ఆనాడు 'సైమన్ గో బ్యాక్' నినాదం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో సాగుతున్న 'జ్ఞానేశ్ గో బ్యాక్' ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు, ఓటు హక్కును కాపాడేందుకు దోహదపడుతుందన్నారు. గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని, ఇప్పుడు అదే కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీ 'ఓట్ చోరీ' ప్రచారం ద్వారా ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు పోరాటం చేస్తున్నారని సీఎం తెలిపారు. అందులో భాగంగానే తాము ఢిల్లీకి వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఈ పోరాటాన్ని మరో స్వాతంత్ర్య ఉద్యమం మాదిరిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు, దళితులు, గిరిజనులకు ఓటు హక్కు ఉండకూడదనే అభిప్రాయాలను బీజేపీ, దాని సైద్ధాంతిక గురువైన ఆర్ఎస్ఎస్ నాయకులు గతంలో వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అయితే, బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీఎం అన్నారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లను తొలగించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ పరిశీలకులు సచిన్ సావంత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టీజీఎస్ ఆర్టీసీ బస్సుల్లో కొనసాగుతున్న దసరా రద్దీ

ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా అదనపు బస్సు సర్వీసులు

ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి : అధికారులకు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆదేశాలు

తొలి 3 రోజుల్లోనే కోటి నలభై లక్షల మంది ప్రయాణం.

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ



దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నడుపుతున్న ప్రత్యేక బస్సు సర్వీసులకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దసరా పండుగ రద్దీ నిర్వహణ మరియు అదనపు బస్సుల ఆపరేషన్లపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి సోమవారం అధికారులతో జూమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పండుగ వేళ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సర్వీసులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ దసరా పండుగ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ రికార్డు స్థాయిలో సర్వీసులను నడుపుతూ మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించింది. గత ఏడాది (2025) దసరా తొలి మూడు రోజుల్లో 922 అదనపు బస్సులను నడపగా... ఈ ఏడాది అక్టోబర్ 9, 10, 11 తేదీలలో గతంతో పోలిస్తే 495 బస్సులు అదనంగా, అంటే మొత్తం 1,417 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు...

అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా దసరా పండుగ వేళ మహిళలకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. గత ఏడాది దసరా సమయంలో రోజుకు సగటున రూ. 13.02 కోట్లు ఆదాకాగా, ఈ ఏడాది దసరా రద్దీ సమయంలో మహిళలు రోజుకు రూ. 13.73 కోట్ల మేర ఆదా చేసుకోగలిగారు.

పండుగ ముందు రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వంత ఊర్లకు ప్రయాణమయ్యే వారి కోసం ఈ నెల 15, 16, 17 తేదీల్లో కూడా రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని అధికారులను ఎండీ వై. నాగిరెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ ప్రత్యేక బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం యథావిధిగా అమల్లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ కోసం ఇఇఇ.ీఅశ్రీస్త్రంతీఇఎబం.అఅ వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని, ఇతర వివరాలు మరియు ప్రయాణ సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని సూచించారు.

ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ -మెట్రో కామన్ పాస్ ఛార్జీల పునఃపరిశీలన -

మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఛార్జీల సమీక్షకు ప్రభుత్వం నిర్ణయం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం

హైదరాబాద్: అక్టోబర్ 12 జన తెలంగాణ

ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ఛార్జీలను పునఃపరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కామన్ పాస్ ఛార్జీలు అధికంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రజల అభిప్రాయాలను, వాస్తవ పరిస్థితులను సమీక్షిస్తున్నామని వెల్లడించారు.

ప్రస్తుతం అమల్లోకి తీసుకొచ్చిన కామన్ పాస్ ధరలు రోజువారీ పాస్‌కు రూ.400 కాగా, ఇందులో మెట్రో వాటా రూ.300, ఆర్టీసీ వాటా రూ.100గా ఉంది. అదేవిధంగా నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 కాగా, ఇందులో మెట్రో వాటా రూ.7,000, ఆర్టీసీ వాటా రూ.1,500గా నిర్ణయించారు.

అయితే ఈ ఛార్జీలు సామాన్య ప్రజలకు భారంగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు ఛార్జీలను పునఃపరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ధరలను నిర్ణయించే అంశంపై త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆర్టీసీ, మెట్రో సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకునేలా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరేలా, వారి అవసరాలకు అనుగుణంగా, సౌకర్యవంతమైన ధరలతో కామన్ పాస్ విధానం అమలయ్యేలా తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రజా రవాణాను మరింత అభివృద్ధి చేసి, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రజలపై అదనపు ఛార్జీల భారం మోపడం ప్రభుత్వ లక్ష్యం కాదని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

అసెంబ్లీ ప్రాంగణంలో అంబరాన్ని తాకిన బతుకమ్మ సంబరాలు

బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడిన మహిళలు

పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 12 : జన తెలంగాణ



బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం రోజు సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సంబరాల్లో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. బంతి, చామంతి, గునుగు, తంగేడు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళా ఉద్యోగులు, సిబ్బంది చుట్టూ చేరి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ ఆడి పాడారు. మహిళలంతా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయత, ఉత్సాహం మధ్య సాగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం సోమవారం సాయంత్రం రంగురంగుల పూలతో, ఆడపడుచుల ఆనంద కోలాహలంతో కళకళలాడింది. బతుకమ్మ వేడుకల్లో శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు శాసనసభ సెక్రెటరీ ఆర్. తిరుపతి శాసనసభ, శాసన మండలి ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లలిత కళాతోరణంలో ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు నిర్వహించిన తెలంగాణ పర్యాటక శాఖ

హైదరాబాద్, అక్టోబర్ 12, జన తెలంగాణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 12, 2026న హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న లలిత కళాతోరణంలో "ముద్దపప్పు బతుకమ్మ" వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 10 నుంచి 18 వరకు జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపునిచ్చే పుష్పోత్సవం బతుకమ్మ, రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వానికి, ప్రకృతి పట్ల గౌరవానికి, ఐక్యత మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రత్యేక సంప్రదాయాలను, పండుగ వైభవాన్ని ప్రతిబింబిస్తూ రాష్ట్ర సాంస్కృతిక ఔన్నత్యాన్ని చాటిచెప్పాయి.

ఈ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొని పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. బతుకమ్మ పండుగ పట్ల తమకున్న సాంస్కృతిక అభిమానం, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటారు. ఉద్యోగుల భాగస్వామ్యం ఐక్యత, స్నేహభావం సామూహిక భాగస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించింది.

ఈ సందర్భంగా తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద కళారూపాల ప్రదర్శనలు ఇతర వేడుకలు నిర్వహించారు. రంగురంగుల పూల అలంకరణలు, బతుకమ్మల ప్రదర్శనలతో లలిత కళాతోరణం పండుగ శోభను సంతరించుకుంది.

తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక పండుగలు, సంప్రదాయ కళారూపాలు సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో భాగంగా పర్యాటక శాఖ ఈ వేడుకలను నిర్వహించింది. స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలను కల్పించడంతో పాటు, రాష్ట్ర గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలను భావితరాలకు అందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం.

ప్రభుత్వ ఉద్యోగులు, సాంస్కృతిక అభిరుచి కలిగిన వారు మరియు ప్రజలు ఒకే వేదికపై కలిసి బతుకమ్మ పండుగ వైభవాన్ని ఆస్వాదించేందుకు ఈ వేడుకలు మంచి అవకాశాన్ని కల్పించాయి. తెలంగాణ ప్రజల జీవన విధానం, సంప్రదాయాలు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 13, 2026

కరువు, ఎల్ నీ నో పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే ప్రభుత్వం పట్టింపులేని తనంతో ఉంది.

మాజీ మంత్రి, బిఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

కరువు, ఎల్ నీ నో పరిస్థితులు రాష్ట్రంలో ఉంటే ప్రభుత్వం పట్టింపులేని తనంతో ఉందనీ మండిపడ్డారు

రైతులంతా ఈరోజు ఉదయం 11 గంటలకు రైతు వేదికలకు రావాలని, సీఎం మాట్లాడతారు అని నిన్న మెసేజ్లు పంపారనీ

12 గంటలకు సీఎం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుంది అని నిన్న రాత్రి ఎమ్మెల్యేలకు మెసేజ్ పంపారనీ

ఉదయం 9.52 నిమిషాలకు విడియో కాన్ఫరెన్స్ రద్దు అని పంపారన్నారు

మళ్లీ 11 గంటలకు ఉంటుందని మెసేజ్ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ రద్దు చేశారు.

ఇప్పుడు మధ్యాహ్నం ఒంటి గంటకు సీఎం రాడు కానీ డిప్యూటీ సీఎం వస్తాడు అని చెబుతున్నారు.

రాష్ట్ర రైతులతో చిన్నపిల్లల ఆటలాడుతున్నారా?

మొన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం ఉంటుందని పొంగులేటి చెప్పారు. సీరియస్ గా మాట్లాడతాం అన్నారు.

నిన్న ముఖ్యమంత్రి గోవా వెళ్లారు. మంత్రులు ఢిల్లీ వెళ్ళారు. పొంగులేటి మాటలు తుస్సు అయ్యాయనీ విమర్శించారు

వ్యవసాయ శాఖ అధికారులు రైతులందరూ రావాలని పిలిచారు. ఆ తర్వాత టెక్నికల్ సెషన్ అన్నారు. తర్వాత సీఎస్, ఆ తర్వాత డిప్యూటీ సీఎం మాట్లాడతారని చెప్పారు. ఇంత తీవ్రమైన సమస్యపై ప్రభుత్వానికి ఉన్న బాధ్యత ఇదేనా?

కేబినెట్ సమావేశం లేదనీ వీడియో కాన్ఫరెన్స్ కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి. రైతుల పట్ల, రాష్ట్రం పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో అర్థమవుతోందనీ చెప్పారు

ఎల్ నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా ప్రపంచ శాస్త్రవేత్తలు, భారత ప్రభుత్వ సంస్థలు హెచ్చరిస్తున్నా ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందనీ

తొమ్మిది నెలలుగా రైతుల కోసం తీసుకున్న చర్యలేంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలనీ

పంటలు వేయొద్దంటూ లీకులు ఇప్పించి వార్తలు రాయిస్తున్నారు. రైతులు పంటలు వేయకపోతే ఏం చేయాలి? రైతు కూలీల పరిస్థితి ఏంటి? రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు ఎలా బతకాలి? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో బల్లలు చరిచారు తప్ప, క్షేత్రస్థాయిలో ఏం చేశారు?

దళిత, గిరిజన కుటుంబాలంటే ఈ ప్రభుత్వానికి చిన్నచూపా? కాంట్రాక్టులు, విదేశీ పర్యటనలకు సమయం ఉంటుంది కానీ, పేదలకు భరోసా కల్పించడానికి సమయం లేదా?

అసలు ప్రత్యామ్నాయ కార్యాచరణ ఏది?

తుమ్మల, పొంగులేటి రైతులకు ఉచిత సలహాలు



ఇవ్వడం కాదు.. ప్రభుత్వం ఏం చేయబోతుందో స్పష్టంగా చెప్పాలి. రైతులు రైతు కూలీలు వలసలు పోవాలా?

పాలమూరు జిల్లా కూలీలు ఉపాధి కోసం కర్ణాటకకు వలస వెళ్లి రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారనీ ఆరోపించారు

గద్వాల జిల్లాకు చెందిన పలువురు కూలీలు ప్రమాదానికి గురయ్యారు. వారిలో ఇద్దరు, ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఎక్కువ మంది దళిత బిడ్డలే.

మేం అధికారంలో ఉన్నప్పుడు వలసలు పోయిన వారిని తిరిగి తీసుకొచ్చాం. కాంగ్రెస్ పాలనలో మళ్లీ పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా?

యాసంగిలో పంటలు వేయొద్దంటే రైతులు, రైతు కూలీలు ఎలా బతకాలి? కేబినెట్ సమావేశం నిర్వహించి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేరా? రైతుల సమస్యల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని ఢిల్లీకి వెళ్తారా?

ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉంటే కనీసం వీడియో కాన్ఫరెన్స్లోనైనా పాల్గొనలేరా?

రైతులకు భద్రత కల్పించాలన్నారు భరోసా ఇవ్వాలి. కానీ ఈ ప్రభుత్వం రైతులను భయపెడుతోంది. ఈ రెండు బాధ్యతల్లోనూ పూర్తిగా విఫలమైంది. రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందనీ

బొగ్గు కొరతకు, విద్యుత్ కోతలకు మీ నిర్లక్ష్యమే కారణం బొగ్గు లేదంటే ఎల్ నినో అంటారు. కరెంట్ లేదంటే ఎల్ నినో అంటారు. నీళ్లు లేవంటే ఎల్ నినో అంటారు. అసలు బొగ్గు కొరతకు ఎల్ నినోకు సంబంధం ఏమిటి? నైనీ బొగ్గు గనిలోని బొగ్గును తీసుకొచ్చి ముందుగానే నిల్వలు ఎందుకు ఏర్పాటు చేసుకోలేదు?

మీ ముందుచూపు లేమి, వైఫల్యం, నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందనీ ఆగ్రహం వక్తం చేశారు

బూతులు మాట్లాడాలంటే ముందుంటారు. డైవర్షన్ రాజకీయాలు చేయాలంటే ముందుంటారు. కానీ రైతుల సమస్యలు పరిష్కరించాల్సి వస్తే మాత్రం పట్టించుకోరు.

ఇతర రాష్ట్రాలు ముందుగానే అప్రమత్తమై విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాయనీ ఈ ప్రభుత్వం మాత్రం యూనిట్కు రూ.10, రూ.15 పెట్టినా విద్యుత్ దొరకడం లేదని చెబుతోందన్నారు ముందు ఎందుకు ఒప్పందాలు చేసుకోలేదు.

అక్కడ లేని కరెంట్ కొరత తెలంగాణలోనే ఎందుకు ఉంది? మీ నిర్లక్ష్యమే కారణం కాదా?

రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా రావడం లేదు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయి.

పొలాల్లో ఉండాల్సిన రైతులు సబ్స్టేషన్ల ముందు ఆందోళనలు చేస్తున్నారన్నారు. మీ పాలన పాపం రైతులకు శాపంగా మారింది.

నీళ్లు ఉన్నా మోటార్లు నడపలేని అసమర్థ ప్రభుత్వం

కృష్ణా నీళ్లను 700 వందల కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి చంద్రబాబు తరలిస్తున్నడు.

500 టీఎంసీల కృష్ణా జలాలను మళ్లించామని చెబుతున్నడన్నారు

కానీ తెలంగాణలో దేవాదుల ప్రాజెక్టు మోటార్లు నడపరు. కన్నెపల్లి పంప్హౌస్ను సక్రమంగా వినియోగించరు.

పాలమూరు నీళ్లను ఎత్తకుండా, ఇక్కడి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఇతర ప్రాంతాలకు నీళ్లు తరలించే పరిస్థితి వస్తోంది.

పాలమూరు ప్రజలకు నీళ్లు అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ అందుకే రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహిగా మిగిలిపోతున్నారు.

కేసీఆర్ గారు ట్రయల్ రన్ నిర్వహించిన ప్రాజెక్టుల రిజర్వాయర్లను మూడేళ్లయినా ఎందుకు నింపలేకపోతున్నారు?

సమ్మక్క సాగర్ వద్ద ఈరోజు కూడా సుమారు 30 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది. దాదాపు రెండున్నర టీఎంసీల నీరు ప్రవహిస్తోంది. అలాంటి పరిస్థితిలో దేవాదుల మోటార్లు నడపమంటే ఎనిమిది గంటలే నడుపుతామని చెబుతున్నారన్నారు

మీ అసమర్థత వల్లే వరంగల్ జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి.

మోటార్లను ఆన్ అండ్ ఆఫ్ చేస్తే వాటి జీవితకాలం తగ్గుతుందని చెప్పినా పట్టించుకోలేదనీ మండిపడ్డారు

పది మోటార్లు నడవాల్సిన దేవాదులలో రెండు మోటార్ల బేరింగులు దెబ్బతిన్నాయి.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువనీ అన్నారు

కల్వకుర్తిలో ఐదు మోటార్లను 24 గంటలూ నడిపితే పాలమూరులో సగం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చు.

మూడేళ్లుగా పనులు సక్రమంగా చేసి ఉంటే పాలమూరు ప్రాజెక్టులో 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేది. మీ వైఫల్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందనీ ఆరోపించారు

బొగ్గు లేక కరెంట్ లేదు. కరెంట్ లేక నీళ్లు లేవు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

సింగూరు ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేశారు?

గత ఏడాది సింగూరు ప్రాజెక్టులో 29 టీఎంసీల నీరు ఉండేది. ప్రాజెక్టును ఏడాదిలో బాగు చేస్తామని చెప్పి, ఉన్న నీటిని వదిలేశారు. కానీ ఒక్క పని కూడా పూర్తి చేయలేదు.

సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్కు నీటిని అందించే కీలకమైన సింగూరు ప్రాజెక్టు నేడు ఖాళీగా ఉందన్నారు

మరమ్మతులు చేయడంలో ఎందుకు విఫలమయ్యారు? దీనికి బాధ్యులెవరు? బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ప్రస్తుతం ప్రాజెక్టులో మూడు టీఎంసీల నీరు మాత్రమే ఉందని, అందులో ఒక టీఎంసీ డెడ్ స్టోరేజీ అని చెబుతున్నారనీ మిగిలిన నీటిలోనూ బీర్, లిక్కర్ కంపెనీల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తున్నారు

ఎక్సైజ్ మంత్రి లిక్కర్ ఉత్పత్తి పూర్తి స్థాయిలో ఉండాలని, ఎక్కడా నీటి కొరత లేదన్నట్లు మాట్లాడుతున్నారనీ

దసరాకు మద్యం కొరత ఉండకూడదట. మద్యం కంపెనీలకు నీళ్లు అందుబాటులో ఉంటాయి. కానీ తాగునీరు, సాగునీటి కోసం మాత్రం ప్రజలు ఇబ్బందులు పడాలా?

బీడీఎల్, ఓహెచ్ఈఎల్, ఐఐఐటీ హైదరాబాద్ వంటి సంస్థలకు నీటి వినియోగంపై నోటీసులు ఇస్తున్న పరిస్థితి ఏర్పడిందనీ చెప్పారు

సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

రైతులపై కేసులు.. నీటి దుర్వినియోగంపై చర్యలేవి?

వ్యవసాయం అనేది రైతులకు జీవనాధారం. జూరాలలో కళ్లముందే నీళ్లు కనిపిస్తున్నా, ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు గేట్లు తెరిచి నీళ్లు తీసుకున్న రైతులపై 14 మందికి నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారనీ

లగచర్ల రైతుల చేతులకు బేడీలు వేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తే కేసులు పెడతారా?

తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉన్న సమయంలో బీర్ కంపెనీలకు నీళ్లు ఎలా కేటాయిస్తున్నారనీ

పంట పొలాలకు నీళ్లు తీసుకున్న రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిన మీరు, తాగు, సాగు నీళ్లను బీర్ల ఉత్పత్తి కోసం పంపిస్తుంటే ఎందుకు కేసులు పెట్టరు

అలాంటి నిర్ణయాలు తీసుకునే వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు? రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు?

రైతు బీమా ఎక్కడ? రైతులకు భరోసా ఏది?

రైతు బీమా అమలు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఆగస్టు నుంచి ఎంతోమంది రైతులు చనిపోయినా, వారి కుటుంబాలకు బీమా సొమ్ము అందడం లేదన్నారు

మేం ఆవేదనతో మాట్లాడుతున్నాం. ప్రభుత్వం ఉచిత సలహాలు ఇవ్వడం కాదు.. రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలనీ కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రజలను భయపెట్టడం కాదు.. 'మేమున్నాం' అని ధైర్యం చెప్పాలనీ డిమాండ్ చేశారు

కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలకు అండగా నిలిచారు. ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడుకున్నారనీ. కానీ నేడు ఈ ప్రభుత్వం బొగ్గు నిల్వలు ఏర్పాటు చేసుకోలేక, నీటిని ఎత్తిపోసే మోటార్లు నడపలేక, రైతులకు సాగునీరు అందించలేక చేతులెత్తేసిందనీ

రైతుల పంటలకు నీళ్లు ఇవ్వకుండా మద్యం కంపెనీలకు నీళ్లు ఇస్తున్నారు దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు

పక్క రాష్ట్రాల్లో లేని కరువు తెలంగాణలోనే ఎందుకు వచ్చింది? ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, నిర్లక్ష్యం వల్లే రైతులు రోడ్డున పడుతున్నారు.

జూపల్లి ఈరోజు పాలమూరుకు వెళ్లి మోటార్లు నడిపిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని ప్రకటించారు. ఏది లేదనీ అన్నారు

రైతుల సమస్యలను పక్కనపెట్టి ఢిల్లీ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు.

నీళ్లు ఉన్న చోట మోటార్లు నడపండి. ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురండి. రాజకీయాలను పక్కనపెట్టి రైతుల గురించి ఆలోచించండనీ రైతు కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించండన్నారు

రైతులను భయపెట్టడం మానేసి, వారికి భరోసా ఇవ్వాలి. రైతు బంధు, రైతు బీమా సహా అన్ని పథకాల నిధులను తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అన్నారు

పంటలు వేయొద్దు అనే ఉచిత సలహాలు ఇవ్వడం మానేసి, కరెంట్ కోతలు, నీటి కొరత పై సమగ్ర కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. అని వెల్లడించారు

ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సంజయ్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజు, అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో అలుపెరగని పోరాటం:

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఓటు హక్కును హరించే కుట్రలను సహించేది లేదు.. ఓటు చోరీపై దేశవ్యాప్త పోరాటం కొనసాగిస్తాం

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారు

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ తర్వాత ఇప్పుడు ఎన్నికల కమిషన్ను అడ్డం పెట్టుకుంటున్నారు

ఓటు హక్కును కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత.. ఇది కాంగ్రెస్ పార్టీ కోసం కాదు, దేశ ప్రజాస్వామ్యం కోసం చేస్తున్న పోరాటం

ఢిల్లీలో సుప్రీంకోర్టు మార్చ్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు.. ఆ ఓటు హక్కునే బలహీనపరిచే ప్రయత్నాలు జరిగితే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

ఓటు ప్రతి పౌరుడి గొంతుక అని, ఆ గొంతును ఎవరూ నొక్కేయలేరని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమమని పేర్కొన్నారు.

నేడు ఢిల్లీలో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి పార్టీలు, యువత, పౌర సమాజ ప్రతినిధులు చేపట్టిన సుప్రీంకోర్టు మార్చ్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అజారుద్దీన్,వాకిటి శ్రీహరి, టిపీసీసీ మహేష్ గౌడ్,సీనియర్ నేత వి.హెచ్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మధుయాష్కీ గౌడ్,తదితరులతో కలిసి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయంటూ..కాంగ్రెస్ జెండా పట్టుకొని ర్యాలీలో నిరసన వ్యక్తం చేసిన మంత్రి.. ఓటర్ల హక్కులను కాపాడాలని, ౫×= ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, శాంతియుతంగా తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్న వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.

సీబీఐ, ఈడీ తర్వాత ఇప్పుడు ఎన్నికల కమిషన్ను అడ్డం పెట్టుకుంటున్నారు

గత 12 ఏళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మంత్రి విమర్శించారు. మొదట సీబీఐ, ఈడీ వంటి సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలను



ఇబ్బందులకు గురిచేశారని, ఇప్పుడు ఎన్నికల కమిషన్ను కూడా అదే తరహాలో ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలి స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని, ఆయన బీజేపీ కార్యకర్తలా పనిచేస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని అన్నారు.

ఎన్నికల కమిషన్లో నిర్ణయాలు, భిన్నాభిప్రాయాలపై కూడా పారదర్శకత ఉండాలని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కమిషన్పైనే ఉందని, ఆ నమ్మకం దెబ్బతింటే ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఓటు చోరీ ఆరోపణలపై దేశం సమాధానం కోరుతోంది

ఓటర్ల జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని మంత్రి అన్నారు. దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, అర్హులైన ఒక్క ఓటరికి కూడా అన్యాయం జరగకూడదని, ప్రతి ఓటు విలువను కాపాడాలని డిమాండ్ చేశారు. దళితులు, మైనార్టీలు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజల ఓటు హక్కుకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ, తమిళనాడులో ఎం.కె. స్టాలిన్ ఓటమి రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు, ఓటు చోరీ ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్పై ఉందని గుర్తుచేశారు.

హామీలతో అధికారంలోకి వచ్చి.. ప్రజలను విభజించే రాజకీయాలు

నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని మంత్రి విమర్శించారు. ప్రజల అసలు సమస్యలపై దృష్టి సారించకుండా కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. మూడోసారి అధికారంలోకి రావడానికి కూడా అధికార సంస్థలను, దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకున్నారంటూ విమర్శలు గుప్పించారు.

ప్రతిపక్ష నేతలపై అక్రమ అరెస్టులు, కేసుల పేరుతో ఒత్తిడి తీసుకురావడం ద్వారా ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం తప్పు కాదని, ప్రశ్నించే హక్కే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం ఆగదు

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్పై తమ అభ్యంతరాలు, డిమాండ్లు నెరవేరే వరకు రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు ఢిల్లీకి వచ్చి ఈ ఉద్యమంలో పాల్గొనడం ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు.

"ఇది కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న పోరాటం కాదు.. రేపటి తరాల భవిష్యత్తు కోసం, ప్రతి పౌరుడి ఓటు హక్కు కోసం, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం చేస్తున్న పోరాటం. ఒక పేదవాడి ఓటైనా, ఒక దళితుడి ఓటైనా, ఒక మైనార్టీ ఓటైనా.. ప్రతి ఓటుకు సమానమైన విలువ ఉండాలి. ప్రజల తీర్పును ప్రభావితం చేసే ప్రయత్నాలను దేశం సహించదు" అని మంత్రి పేర్కొన్నారు.

ప్రజల హక్కుల పరిరక్షణలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రజలతో కలిసి పోరాడుతాయని చెప్పారు. దేశానికి ప్రజాస్వామ్య విలువలను గౌరవించే, ప్రజల సమస్యలకు జవాబుదారీగా ఉండే నాయకత్వం అవసరమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి -- తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-ఎల్నినో ప్రభావంపై రైతులు, జిల్లా కలెక్టర్ల సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-ఎల్నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంది.. వాస్తవ పరిస్థితులను రైతులకు వివరించాలి

జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నీటి లభ్యత ఆధారంగా పంటల ప్రణాళిక రూపొందించాలి

-ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నాం

హైదరాబాద్, అక్టోబర్ 12:జన తెలంగాణ

ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, ప్రస్తుత పంటలను కాపాడేందుకు, రానున్న యాసంగి సీజన్లో నష్టాలను నివారించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ రోజు జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్లు మరియు రైతులతో నిర్వహించిన సదస్సులో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మరియు మంత్రి తుమ్మల పాల్గొని ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, యాసంగి పంటల ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు.

ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి...

ఎల్నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, దీని ప్రభావంతో వర్షపాతం తగ్గడం, నీటి నిల్వలు పడిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం ఏప్రిల్ నుంచే ముందస్తు చర్యలు ప్రారంభించిందని పేర్కొన్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, పంటల పరిస్థితుల ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకునేలా అధికారులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి...

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యాసంగిలో వరి సాగు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. ముఖ్యంగా నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయకుండా, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు, స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనగ, పెసర, మినుము, వేరుశనగ, పొద్దుతిరుగుడు, కుసుమ వంటి పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రాంతీయ పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యతను పరిశీలించి వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు...

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. పప్పుధాన్యాలు, నూనెగింజల విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించడంతోపాటు, వాటికి మార్కెటింగ్ సదుపాయాలు, కొనుగోలు అవకాశాలు ఉండేలా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

నీటి లభ్యత ఆధారంగా పంటల ప్రణాళిక...

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిస్థితులు లేవని, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఐఎండీ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, భూగర్భజల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వాస్తవ సమాచారాన్ని రైతులకు వివరించాలని ఆదేశించారు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, భూగర్భజలాల పరిస్థితి, విద్యుత్ సరఫరా, రానున్న వర్షాల అంచనాలను పరిగణనలోకి తీసుకొని రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు.

"రైతులకు అర్థమయ్యే భాషలో, వాస్తవ పరిస్థితులను వివరించి చెబితే వారు తప్పకుండా అర్థం చేసుకుంటారు. క్షేత్రస్థాయి పరిస్థితులను దాచకుండా తెలియజేయాలి. రైతులు నష్టపోకుండా సరైన పంటల ఎంపిక చేసుకునేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి" అని మంత్రి సూచించారు.

రైతులను అప్రమత్తం చేయాలి.. నష్టాలను నివారించాలి...

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 13, 2026

రాజ్యాంగ వ్యవస్థలపై కాంగ్రెస్, 'ఇండీ' కూటమి ముప్పేట దాడి:

డాక్టర్ కె. లక్ష్మణ్

ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ ద్వంద్వ నీతి బట్టబయలు - - బోగస్ ఓట్లు తీసేయాలని గతంలో వారే డిమాండ్ చేశారు

తెలంగాణలో రైతుల కష్టాలు, కరెంట్, సాగునీటి సంక్షోభాన్ని గాలికొదిలేసి ఢిల్లీ ధర్నాల డ్రామాలు

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టులను నిర్వీర్యం చేసే కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి:

బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎంపీ డా. కె. లక్ష్మణ్

ఎన్నికల్లో ప్రజా మద్దతు పొందలేక, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం, న్యాయ వ్యవస్థలపై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేసే కుట్రలకు కాంగ్రెస్ పార్టీ, 'ఇండీ' (×.చీ.ణ.×) కూటమి తెరలేపాయని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ ఎంపీ డా. కె. లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని, ఎన్నికల వ్యవస్థ పట్ల ఆ పార్టీకి ఉన్న నల్ల చరిత్రను ఎండగట్టారు.

బోగస్ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్, ఆప్ ద్వంద్వ నీతి:

దేశవ్యాప్తంగా అక్రమ ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులేనని లక్ష్మణ్ గుర్తుచేశారు. మధ్యప్రదేశ్‌లో 60 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని కమల్‌నాథ్, గుజరాత్‌లో 40 లక్షల దొంగ ఓట్లను తొలగించాలని పీసీసీ అధ్యక్షుడిగా శక్తిసింగ్ గోయిల్, ఢిల్లీలో 10 లక్షల నకిలీ ఓట్లున్నాయని అర్వింద్‌ర్ సింగ్ లవ్లీ, అలాగే 11 లక్షల బోగస్ ఓట్లను ఈసీ తొలగించాలని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్వయంగా ఎన్నికల సంఘానికి గతంలో వినతిపత్రాలు ఇచ్చారని తెలిపారు. కేరళశీలో సీపీఎం దొంగ ఓట్లను తొలగించినందుకు కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల ఎన్నికల సంఘానికి బహిరంగంగా కృతజ్ఞతలు తెలిపారని ప్రస్తావించారు. అక్రమంగా నివసించే వారి ఓట్లను తొలగించాలని సచిన్ పైలట్ సైతం గతంలో డిమాండ్ చేశారని గుర్తుచేశారు. ఆనాడు తొలగించాలని డిమాండ్ చేసి, ఇప్పుడు చట్టబద్ధంగా సమగ్ర సవరణ చేపట్టి దొంగ ఓట్లను ఏరివేస్తుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందంటూ వీధుల్లోకి రావడం వారి అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు.

న్యాయవ్యవస్థపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలు:

సుప్రీంకోర్టు స్వయంగా ఓటర్ల సవరణ ప్రక్రియను సమర్థించినప్పటికీ, దాదాపు 42 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు బహిరంగ లేఖ ద్వారా కాంగ్రెస్ నిరాధార 'ఓట్ చోరీ' ఆరోపణలను తప్పుపట్టినప్పటికీ కాంగ్రెస్ తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు డోర్లు అందరికీ తెరిచి ఉంటాయని సీజేఐ స్పష్టం చేసినా, వ్యవస్థలను పక్కనబెట్టి సుప్రీంకోర్టు ముందే ధర్నాలు చేస్తామని ప్రకటించడం న్యాయ వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేయడమేనని అన్నారు. రాష్ట్రపతిని కలిసిన 'ఇండీ' కూటమి వద్ద ఓట్ల చోరీపై ఎలాంటి ఆధారాలు లేవని, ఆధారాలు సమర్పిస్తామంటూ రాహుల్ గాంధీ ముఖం చెల్లక తప్పించుకున్నారని ఎద్దేవా చేశారు. జంతర్ మంతర్ వద్ద నిరసనలపై సాధారణ ప్రజల ఇబ్బందులు, ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని కోర్టు ఆదేశాల మేరకే ప్రత్యామ్నాయ వేదికలను సూచించారని గుర్తుచేశారు.

ఎన్నికల సంఘాన్ని జేబు సంస్థగా మార్చిన కాంగ్రెస్ నల్ల చరిత్ర:

ఎన్నికల పారదర్శకత గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు ఏమాత్రం లేదని, నేటి యువత (జెన్ జీ, జెన్ ఆల్ఫా) కాంగ్రెస్ అసలు చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. మొదటి సీఈసీ సుకుమార్ సేన్ సోదరుడు అశోక్ సేన్‌ను కాంగ్రెస్ ఎంపీని చేసి కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవి ఇవ్వడం క్విడ్ ప్రో కో కాదా అని ప్రశ్నించారు. సీఈసీ ఆర్కే త్రివేది పదవీ విరమణ చేయగానే రాజీవ్ గాంధీ ప్రభుత్వం గవర్నర్ పదవి ఇవ్వడం, టీఎన్ శేషన్‌కు 1999లో ఎల్‌కే అద్వానీపై కాంగ్రెస్ టికెట్ ఇచ్చి పోటీ పెట్టడం, సీఈసీగా పనిచేసిన ఎం.ఎస్. గిల్‌ను రాజ్యసభకు పంపి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర క్రీడల మంత్రిని చేయడం కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ అకృత్యాలపై షా కమిషన్ తప్పుపట్టిన నవీన్ చావ్లాను సోనియా గాంధీ ఆదేశాలతో ఎన్నికల కమిషనర్‌గా నియమించారని, ఆయన ఏకపక్ష వైఖరిపై నాటి సీఈసీ గోపాలస్వామి 14 ఆరోపణలతో రాతపూర్వక ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే:

1952లో బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఓడించడానికి కమ్యూనిస్టులతో చేతులు కలిపిన చరిత్ర, 1957లో బెగుసరాయ్‌లో దేశంలోనే మొదటి బూత్ క్యాప్చరింగ్‌కు తెరలేపిన ఘనత కాంగ్రెస్‌దేనని లక్ష్మణ్ ధ్వజమెత్తారు. బ్యాలెట్ రిగ్గింగ్‌ను అరికట్టడానికే ఈవీఎంలు తెస్తే, ఇప్పుడు మళ్లీ బూత్ క్యాప్చరింగ్ చేసుకోవడానికే బ్యాలెట్ సిస్టమ్ కావాలని డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. 1975లో అలహాబాద్ కోర్టు ఇందిరా గాంధీ ఎన్నికను రద్దు చేసి ఆరేళ్ల నిషేధం విధిస్తే, అధికారాన్ని కాపాడుకోవడానికి ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని, పౌర హక్కులను కాలరాసిన చరిత్ర వారిదని దుయ్యబట్టారు. 1980లో సోనియా గాంధీకి భారత పౌరసత్వం రాకముందే న్యూఢిల్లీలో ఓటరుగా నమోదు కావడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1980లో ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేస్తూ 9 రాష్ట్రాల్లోని ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఇందిరా గాంధీ రద్దు చేశారని గుర్తుచేశారు. 1983లో అస్సాంలో ఓటర్ల జాబితా సవరించకుండా బలవంతంగా ఎన్నికలు పెట్టి నెల్లీ మారణకాండకు కారణమయ్యారని, 1993లో పీవీ నరసింహారావు ప్రభుత్వం అవిశ్వాస తీర్మానంలో గెలవడానికి జార్ఖండ్ ముక్తి మోర్చా ఎంపీలను నోట్ల కట్టలతో కొనుగోలు చేశారని ఎండగట్టారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి చేసిన రిగ్గింగ్ వల్లే లోయలో ఉగ్రవాదం పురుడుపోసుకుందని, 1972 బెంగాల్ ఎన్నికల రిగ్గింగ్, 2018 కర్ణాటక రాజరాజేశ్వరి నగర్‌లో కాంగ్రెస్ అండతో వేల నకిలీ ఓటర్ ఐడీలు పట్టుబడిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు.

దేశవ్యాప్తంగా ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో ఈఆర్వోలు, డీఆర్వోలు, బీఎల్వోలతో పాటు దాదాపు 46 లక్షల మంది అధికార యంత్రాంగం, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు. 95 కోట్ల మంది ఓటర్లలో 82 కోట్ల మంది తిరిగి పారదర్శకంగా పేర్లు నమోదు చేసుకున్నారని, ఇది 100 నుండి 150 రోజుల పాటు సాగిన ప్రక్రియ అని వివరించారు. ఫారమ్-7 ద్వారా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తుల మేరకే దేశవ్యాప్తంగా 29 లక్షల బోగస్ ఓట్లను తొలగించారని స్పష్టం చేశారు. దాదాపు 2 కోట్ల 89 లక్షల మంది చనిపోయిన వారి ఓట్లను, అలాగే గ్రామాల నుంచి నగరాలకు వలస వెళ్లి డబుల్ ఎంట్రీ ఉన్న ఓట్లను తొలగిస్తే, చనిపోయిన వారి ఓట్లను కూడా కొనసాగించాలనడం దొంగ ఓట్లతో గెలవాలనే కాంగ్రెస్ దురుద్దేశాన్ని సూచిస్తోందని విమర్శించారు.

తెలంగాణ రైతులను గాలికొదిలేసి ఢిల్లీలో ధర్నాల డ్రామాలు:

తెలంగాణలో తీవ్ర వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయి, సాగునీరు లేక, 24 గంటల ఉచిత విద్యుత్ రాక రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి అధిష్టానం మెప్పు కోసం ఢిల్లీ ధర్నాల పేరిట నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఓట్ల సవరణ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, దాదాపు 36 లక్షల మంది అన్ని పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సమక్షంలోనే జరిగిందని, సొంత ప్రభుత్వ ఉద్యోగులపైనే కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో గెలిస్తే ప్రజా తీర్పు అని, ఓడిపోతే ఈవీఎంలు, ఎన్నికల సంఘంపై నిందలు వేయడం కాంగ్రెస్ ద్వంద్వ నీతి అని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ సవరణ ప్రక్రియపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. 25 ఏళ్లుగా మచ్చలేని ప్రజా జీవితం గడుపుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు తెలంగాణ సమాజం, దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

సికింద్రాబాద్ సర్కిల్‌లో నూతన ఎస్‌పీఎం షెడ్‌ను ప్రారంభించిన ు+ూాణజూ సీఎండీ

విద్యుత్ నియంత్రణ పరికరాల మరమ్మతులు, నిర్వహణ సేవలు మరింత వేగవంతం

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ



సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఆర్‌పీ నిలయం, లోతుకుంట విద్యుత్ నియంత్రణ పరికరాల మరమ్మతులు, నిర్వహణ సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన నూతన ఎస్‌పీఎం (ూావీ) షెడ్‌ను తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ు+ూాణజూ) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (జవీణ) జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్, సోమవారం ప్రారంభించారు.

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని విద్యుత్ నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, సిబ్బందికి అవసరమైన సాంకేతిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సీఎండీ జితేశ్ వి. పాటిల్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌పీఎం షెడ్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ,మరమ్మతులు, నిర్వహణ ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించి, వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు.

మరమ్మతుల కేంద్రం అందుబాటులోకి రావడంతో సిబ్బందికి వెసులుబాటు

గతంలో ఎర్రగడ్డ ప్రాంతంలో ఉన్న ఎస్‌పీఎం మరమ్మతుల కేంద్రం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని పలు సెక్షన్లకు దూరంగా ఉండటంతో, విద్యుత్ నియంత్రణ పరికరాలను మరమ్మతుల నిమిత్తం తరలించడంలో సిబ్బందికి రవాణా, సమయపాలన పరంగా ఇబ్బందులు ఎదురయ్యేవి.

ఈ సమస్యలను అధిగమించేందుకు సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సెక్షన్లకు అనుకూలంగా, ఆల్వాల్ పరిసర ప్రాంతాలకు సమీపంలో నూతన ఎస్‌పీఎం షెడ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో వివిధ సెక్షన్ల నుంచి మరమ్మతుల కోసం పరికరాలను తరలించడం మరింత సులభతరం కానుంది.

నిర్వహణ పనుల్లో వేగం.. సేవల్లో సమర్థత

నూతన ఎస్‌పీఎం షెడ్ అందుబాటులోకి రావడంతో పరికరాల రవాణాకు పట్టే సమయం తగ్గడంతో పాటు, మరమ్మతుల ప్రక్రియ వేగవంతం కానుంది. సిబ్బంది పని సామర్థ్యం పెరగడం, నిర్వహణ పనుల్లో సమన్వయం మెరుగుపడటం, విద్యుత్ నియంత్రణ పరికరాలను సకాలంలో మరమ్మతు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి అవకాశం ఏర్పడనుంది.

విద్యుత్ పంపిణీ వ్యవస్థ సజావుగా పనిచేసేందుకు అవసరమైన నిర్వహణ సదుపాయాలను బలోపేతం చేయడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. తద్వారా విద్యుత్ సరఫరా నిర్వహణకు సంబంధించిన సాంకేతిక పనులను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు వీలవుతుంది.

ద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం, నిర్వహణ పనులను వేగవంతం చేయడం, సాంకేతిక సేవలను మెరుగుపరచడం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ు+ూాణ-జూ నిరంతరం కృషి చేస్తోంది అని సీఎండీ తెలిపారు .

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ు+ూాణజూ డైరెక్టర్లు డాక్టర్ ఎన్. నరసింహులు (ఆపరేషన్స్, ్రాడవీవీ, ×్రాజ డ =ూాజ, ఎనర్జీ ఆడిట్, ణూజు), వి. శివాజీ (ప్రాజెక్ట్స్, మాస్టర్ ప్లాన్, ఐటీ), సి. చక్రపాణి (కమర్షియల్), పి. కృష్ణారెడ్డి (ఫైనాన్స్, రెవెన్యూ, ఎ=ణ, ×= డ లీగల్, మెడికల్, అసెస్‌మెంట్స్) పాల్గొన్నారు.

అలాగే చీఫ్ ఇంజినీర్ మెట్రో జోన్ పి. కరుణాకర్ బాబు, చీఫ్ ఇంజినీర్ హెచ్ఆర్‌డీ బిక్షపతి, చీఫ్ ఇంజినీర్ఓ అండ్ఎం రవికుమార్, చీఫ్ ఇంజినీర్ మేడ్చల్ రమేశ్ బాబు, చీఫ్ ఇంజినీర్ రంగారెడ్డి జోన్ గోపయ్య, చీఫ్ ఇంజినీర్ రూరల్ బాలస్వామి, సూపరింటెండింగ్ ఇంజినీర్ సికింద్రాబాద్ సర్కిల్ టి. వేణుగోపాల్, మెట్రో జోన్ పరిధిలోని ఇతర సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి. శంకర్, డిప్యూటీ ఇంజినీర్ జి.వి. రమణారావు, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్ యుద్ధంలో మృతి చెందిన జగిత్యాల యువకుడి కుటుంబానికి సీఎం అండ

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవలి

రూ.6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్: అక్టోబర్ 12 జన తెలంగాణ

రష్యా--ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ కుటుంబానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. సుదర్శన్ గౌడ్ కుటుంబం చేసిన విజ్ఞప్తిపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో, సీఎం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ.6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు.

ఉపాధి కోసం సుమారు నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ గౌడ్.. అక్కడ కొనసాగుతున్న యుద్ధంలో క్షిపణులు, డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కుటుంబ విజ్ఞప్తిపై మంత్రి ప్రత్యేక చొరవ

సుదర్శన్ గౌడ్ భార్య చేసిన విజ్ఞప్తిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సానుకూలంగా పరిగణించారు. కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరారు. మంత్రి చొరవకు స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రూ.6 లక్షల సాయం ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) నుంచి ఆర్థిక సాయం అందించేందుకు అధికారులు అవసరమైన ఉత్తర్వులు జారీ చేశారు.

సుదర్శన్ గౌడ్ భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

విదేశాలకు ఉపాధి కోసం వెళ్లిన యువకుడు యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోవడం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టడం కుటుంబానికి కొంత ఊరట కలిగించింది.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక చొరవతో సమస్య ముఖ్యమంత్రి దృష్టికి చేరడం, సీఎం వెంటనే స్పందించి ఆర్థిక సాయం ప్రకటించడం పట్ల సుదర్శన్ గౌడ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జీవో 59, 76 దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలి

-- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రీసర్వే ప్రక్రియను నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

ఎస్ఐఆర్ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

ఓటరు జాబితా సవరణలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, రీసర్వే, ఎస్ఐఆర్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, 2026 అక్టోబర్ 12: జన తెలంగాణ



జీవో 59, 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఈ నెలాఖరులోగా నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి రెవెన్యూ అధికారులతో జీవో 59, 76 దరఖాస్తుల పరిష్కారం, రీసర్వే ప్రక్రియ, ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జీవో 59, 76 కింద అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులు, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా ఈ నెలాఖరులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, ప్రతి దరఖాస్తుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన దరఖాస్తులను సంబంధిత అధికారులు స్వయంగా పరిశీలించి, అర్హులైన దరఖాస్తుదారులకు నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రీసర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

రీసర్వే ప్రక్రియకు సంబంధించి రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వేలో భాగంగా భూముల వివరాలు, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

రీసర్వే ప్రక్రియలో తప్పులకు తావులేకుండా, పారదర్శకంగా పనులు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పురోగతిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ) కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం ధ్రువీకరించాలని తెలిపారు.

అర్హులైన ఓటర్లు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు.

అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హుల పేర్లు నమోదు కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఓటరు జాబితా సవరణకు సంబంధించి ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలని, అర్హులైన వారు తమ వివరాలను పరిశీలించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజల నుంచి అందే దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్దేశిత విధానంలో స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ సమీక్షలో ఆర్డీవో లు గంగయ్య ,సురేష్, తహసిల్దార్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి నగర్‌లో భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ సమస్యను పరిశీలించిన బండి రమేష్

కూకట్పల్లి అక్టోబర్ 12 జన తెలంగాణ



గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూమికి సంబంధించిన సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సోమవారం రోజు పరిశీలించారు.

ఈ సందర్భంగా భూ సమస్యకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించి, స్థానికంగా నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

స్థానిక ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బండి రమేష్ తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాయత్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, రాఘవేంద్రరావు, కనకయ్య, విట్టల్ రెడ్డి, ఇంద్ర సింగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 13, 2026

ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే ఉంది: డీజీపీ సీవీ ఆనంద్

తెలంగాణ పోలీస్ అకాడమీలో 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్
పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టం
నాయకత్వం, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానంపై డీజీపీ దిశానిర్దేశం
నేరాల తీరు మారింది.. పోలీసింగ్ మారాలి
ప్రజలకు నిజాయతీగా, రాగద్వేషాలకు అతీతంగా సేవలందించాలి
పాసింగ్ అవుట్ పరేడ్ లో చేసిన ప్రమాణాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి
విధులు ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి: డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్: అక్టోబర్ 12 జన తెలంగాణ

పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టమని, ప్రజలకు సేవ చేయడంతోపాటు వారి ప్రాణాలను కాపాడే అరుదైన అవకాశం పోలీసు శాఖలో పనిచేసేవారికి లభిస్తుందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల జనాభాలో సుమారు 90 వేల మందికే పోలీసు యూనిఫాం ధరించే అవకాశం ఉందని, ఇది మొత్తం జనాభాలో 0.3 శాతం మాత్రమేనని వివరించారు. ప్రతిరోజూ కనీసం 50 మంది కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకు ఉంటుందని పేర్కొన్నారు. నిజాయితీ, నైతిక విలువలను విస్మరించరాదని, కుల, మత, రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014 తర్వాత పూర్తిస్థాయిలో శిక్షణ ముగించుకుని బయటకు వస్తున్న తొలి డీఎస్పీ బ్యాచ్ కావడంతో దీనికి ప్రత్యేకత ఉందన్నారు. 44 వారాలపాటు చట్టాలు, దర్యాప్తు విధానాలు, ఔట్‌డోర్ శిక్షణ, క్రీడల్లో శిక్షణ పొందిన అధికారులను అభినందించారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసిస్తూ, అకాడమీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ముఖ్యమంత్రి పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారని పేర్కొన్నారు.

30 ఏళ్ల వృత్తి జీవితానికి పునాది

పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా చేసే ప్రమాణం అధికారుల 30--35 ఏళ్ల వృత్తి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలని డీజీపీ సూచించారు. రాజ్యాంగం పట్ల నిబద్ధతతో, ప్రజలకు నిజాయతీగా, రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహిస్తానని చేసిన ప్రమాణాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అకాడమీలో శిక్షణ పూర్తయిన తర్వాత మరో 46 వారాలపాటు క్షేత్రస్థాయిలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ దశలోనూ అదే శ్రద్ధ, క్రమశిక్షణ, నిజాయతీతో వ్యవహరించాలని సూచించారు. తన 35 ఏళ్ల పోలీసు అనుభవంలో నేర్చుకున్న అంశాలను గతంలో డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖిలో వివరించానని, నాయకత్వ లక్షణాల ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేస్తున్నానని చెప్పారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: డీజీపీ

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మీరు నాయకులుగా ఎంపికయ్యారు.. మీ నాయకత్వ లక్షణాలను విధుల్లో నిరూపించుకోవాలని అన్నారు. ధైర్యం, దార్శనికత, నైతిక విలువలు, నిష్పాక్షికత, బృంద స్ఫూర్తి, సంభాషణ నైపుణ్యాలు, కష్టపడే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలు, వినయం.. ఈ పది లక్షణాలను ప్రతి అధికారి అలవర్చుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో నైతిక విలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదన్నారు.

నేరాల తీరు మారింది.. పోలీసింగ్ మారాలి..

తాము యూనిఫాం ధరించిన రోజుల్లో నక్సలిజం ప్రధాన సవాలుగా ఉండేదని, ఆ సమస్యను పోలీసులు సమర్థంగా ఎదుర్కొన్నారని డీజీపీ గుర్తుచేశారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, రోడ్డు భద్రత, ఇతర కొత్త తరహా సవాళ్లు పోలీసుల ముందున్నాయని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు శాఖలో సంస్థాగత మార్పులు చేపట్టామని చెప్పారు. గ్రేహౌండ్స్ తదితర విభాగాల పునర్వ్యవస్థీకరణతోపాటు ఈగల్ ఫోర్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ ఫాస్ట్, టీజీ స్పార్క్ వంటి విభాగాలను బలోపేతం చేసి కొత్త సవాళ్లను ఎదుర్కొనేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు కూడా ఈ మార్పులకు అనుగుణంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.

ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి

పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం, చురుకుదనం, వృత్తిపరమైన నైపుణ్యాలు అత్యంత ముఖ్యమని డీజీపీ అన్నారు. యూనిఫాం ధరించిన తొలిరోజు ఉన్న ఉత్సాహం, క్రమశిక్షణ, ఫిట్‌నెస్ 30 ఏళ్ల తర్వాత కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. పోలీసు పాసింగ్ అవుట్ పరేడ్‌లో బెల్టుపై ఉన్న హోల్ (రంధ్రం) 30 ఏళ్ల సర్వీసు పూర్తయ్యే వరకు, ఉద్యోగ విరమణ చేసేంతవరకు అలాగే ఉండాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, సమర్థవంతమైన నాయకులుగా ఎదగాలని డీఎస్పీలకు పిలుపునిచ్చారు.

112 సంఖ్యకు ప్రత్యేక అనుబంధం: అకాడమీ డైరెక్టర్

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ.. 112 సంఖ్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ప్రజల అత్యవసర సేవల కోసం తెలంగాణ పోలీసు వ్యవస్థలో 112 సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు 112 మంది డీఎస్పీలు ప్రజా సేవలోకి అడుగుపెట్టడం విశేషమని పేర్కొన్నారు. వీరిలో 74 మంది పురుషులు, 38 మంది మహిళలు ఉన్నారు. మల్టీజోన్-1 నుంచి 51 మంది, మల్టీజోన్-2 నుంచి 61 మంది ఎంపికయ్యారు. విద్యార్హతల పరంగా 79 మంది డిగ్రీ పట్టభద్రులు, 31 మంది పీజీ పూర్తి చేసినవారు ఉన్నారు. మరో ఇద్దరిలో ఒకరు ఎంబీబీఎస్, మరొకరు బీడీఎస్ పట్టా పొందారు. ఈ బ్యాచ్‌లో గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 45 మంది, కేంద్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 12 మంది ఉండగా.. కొత్తగా ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడుతున్నవారు 55 మంది ఉన్నారు. గతంలో పోలీసు శాఖలో ఎస్సైలుగా పనిచేసిన నలుగురు ప్రస్తుతం డీఎస్పీలుగా ఎంపికయ్యారు. శిక్షణ పొందుతూనే 2026లో యూపీఎస్సీ పరీక్షల్లో జి.సృజన 55వ ర్యాంకు, డి.ప్రవీణ్‌కుమార్ 795వ ర్యాంకు సాధించడం విశేషం. ఆరు వారాల ఫౌండేషన్ శిక్షణను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అందించినట్లు చెప్పారు. అకాడమీ నినాదమైన నాలెడ్జ్, స్కిల్, ఆటిట్యూడ్ ఆధారంగా అధికారులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. క్షేత్రస్థాయి అనుభవం కల్పించేందుకు మేడారం జాతర, వినాయక చవితి, ఇతర ప్రధాన కార్యక్రమాల్లో విధులు నిర్వహించే అవకాశం కల్పించామన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఈగల్ వంటి విభాగాలతో శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. పోలీసుల విధి ప్రజలకు న్యాయం చేయడమేనని, వారి పనితీరును బట్టే ప్రజలు వారిని అంచనా వేస్తారని అన్నారు.

నేహా అగర్వాల్‌కు సీఎం రివాల్వర్.....9 విభాగాల్లో ఉత్తమ ప్రతిభకు ట్రోఫీలు, పతకాలు

పోలీస్ శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేహా అగర్వాల్ ముఖ్యమంత్రి రివాల్వర్‌తో పాటు మరో మూడు పురస్కారాలను అందుకున్నారు. బెస్ట్ ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌కు సీఎం రివాల్వర్, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకం, కోన రామచంద్రారెడ్డి స్మారక బంగారు పతకం, ఇండోర్ సబ్జెక్టుల్లో ప్రతిభకు హోంమంత్రి బేటన్ ఆమెకు లభించాయి. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకంతో పాటు రూ.5,000 నగదు బహుమతి కూడా అందుకున్నారు. ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారిలో ఔట్‌డోర్ సబ్జెక్టుల్లో ఎల్. శ్రీకాంత్ డీజీపీ ట్రోఫీ, ఫైరింగ్‌లో టి. జాకబ్ అభిషేక్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో డి. చందన, క్రిమినాలజీలో చి. ఆది శేషు రెడ్డి ఎన్ఐసీఎఫ్ఎస్ పతకాలు సాధించారు. దర్యాప్తులో ఉత్తమ ప్రతిభకు ఆర్. సాయి కిరణ్ రెడ్డి డైరెక్టర్ పతకాన్ని దక్కించుకున్నారు.

చట్టాల నుంచి సైబర్ నేరాల దర్యాప్తు వరకు

44 వారాల సంస్థాగత శిక్షణలో భాగంగా ఇండోర్, అవుట్‌డోర్ అంశాలను రెండు సెమిస్టర్లుగా విభజించారు. ఇండోర్ శిక్షణలో పోలీసు వ్యవస్థ, నేరశాస్త్రం, నేరాల నివారణ, మానవ హక్కులు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఫోరెన్సిక్ సైన్స్, నాయకత్వం, నిర్వహణ వంటి అంశాలను బోధిస్తున్నారు. శారీరక నేరాలు, ఆస్తి సంబంధ నేరాలు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల దర్యాప్తు విధానాలపైనా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అంతర్గత భద్రత, శాంతిభద్రతల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నారు.

ఆయుధ వినియోగం.. క్షేత్రస్థాయి నైపుణ్యాలు

అవుట్‌డోర్ శిక్షణలో శారీరక వ్యాయామాలు, డ్రిల్, పరేడ్, ఆయుధ వినియోగం, కాల్పులు, ఫీల్డ్‌క్రాఫ్ట్, మ్యాప్ రీడింగ్, వ్యూహాత్మక విధానాలు, వీఐపీ భద్రత, పేలుడు పదార్థాలు, ఐఈడీల నిర్వహణ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. స్విమ్మింగ్, ప్రథమ చికిత్స, అంబులెన్స్ డ్రిల్, వాహనాల డ్రైవింగ్, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక చర్యలు, క్రీడలకూ ప్రాధాన్యం ఇచ్చారు.

పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీనియర్ పోలీసు అధికారులు, రిటైర్డ్ పోలీసు అధికారులు, అకాడమీ సిబ్బంది, శిక్షణ పొందిన డీఎస్పీల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో నూతన 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఛార్జింగ్

పరిసర ప్రాంతాలకు మరింత నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలోని చార్మినార్ డివిజన్, మీర్ ఆలం సబ్‌డివిజన్‌లో రూ.14.38 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన 33/11 కేవీ ఎస్టీపీ అత్తాపూర్ సబ్‌స్టేషన్‌ను సాంకేతికంగా ఛార్జింగ్ చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లో తొలి అన్‌మ్యాన్డ్ సబ్‌స్టేషన్‌గా గుర్తింపు పొందిన ఈ సబ్‌స్టేషన్ ద్వారా పరిసర ప్రాంతాల వినియోగదారులకు మరింత నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు వీలుకలగనుంది.

ఈ సబ్‌స్టేషన్ నుంచి 8 నంబర్ల 11 కేవీ ఫీడర్ల ద్వారా విద్యుత్ సరఫరా అందించనున్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.



ఈ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా

అత్తాపూర్ గ్రామం, తేజస్వి నగర్, రతన్ నగర్, అత్తాపూర్ రెడ్డి బస్తీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎస్టీపీ అత్తాపూర్ హెచ్‌టీ సర్వీస్ ప్లాంట్, పాండురంగ నగర్, రాంబాగ్, వీకర్ సెక్షన్ కాలనీ, వాసుదేవ రెడ్డి నగర్, ఖాజానగర్, భారత్ నగర్, పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్ ప్రధాన రహదారిపై వాణిజ్య ప్రాంతాలు, హైదర్‌గూడ, లక్ష్మీనగర్, పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్ పిల్లర్ నంబర్ 143 పరిసర ప్రాంతాలు, కాంతారెడ్డి నగర్, న్యూ ఫ్రెండ్స్ కాలనీ, సీబీఐటీ కాలనీ, ఎన్ఎం గూడ తదితర ప్రాంతాలకు ఈ సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా మెరుగుపడనుంది.

విద్యుత్ పంపిణీ మౌలిక సదుపాయాలను ఆధునీకరిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సేవలు అందించేందుకు ు+ూాణజూ కృషి చేస్తోంది.

ఛార్జింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఈ సబ్‌స్టేషన్ ఛార్జింగ్ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ మాస్టర్ ప్లాన్ జోన్ శ్రీమతి ఎన్. లీలావతి, సూపరింటెండింగ్ ఇంజినీర్ మాస్టర్ ప్లాన్ హైదరాబాద్ ఎం.కె. శివపార్వతి, సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎస్‌సీఏడీఏ ఈ. మాణిక్య చక్రవర్తి

అలాగే డీఈ ప్రొటెక్షన్-2 ఎస్‌సీఏడీఏ సి.ఎన్., డీఈ మాస్టర్ ప్లాన్-2 హైదరాబాద్ ఎన్. శ్రీధర్, ఏడీఈ ఎంఆర్‌టీ సౌత్ వి. సునీత,సంబంధిత సాంకేతిక బృందాల సభ్యులు, కాంట్రాక్టర్ ఎం.డి. సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ రైల్వే స్టేషన్లో తనిఖీలు..

25 మద్యం బాటిల్లో పట్టివేత..

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ



కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్ పోలీసులతోపాటు ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 25మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. పట్టుకున్న మద్యం బాటిల్లను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో తనిఖీలు..



27 మద్యం బాటిల్లో పట్టివేత..

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ఇతర సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో 27 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి.

పట్టుకున్న మద్యం బాటిల్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్ తెలిపారు.

కేసీఆర్ బాటలోనే మోదీ ..

ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఎత్తేసిన కేసీఆర్‌కు పట్టిన గతే. .
జంతర్‌మంతర్ వద్ద ఆంక్షలు విధించిన మోదీకి పడుతుంది
ప్రజల గొంతు నొక్కిన పాలకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
మంత్రి పొంగులేటి

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి, ప్రతి రాజకీయ పార్టీకి రాజ్యాంగం కల్పించిన హక్కు అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు, రాజకీయ పార్టీలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఒక వేదికగా ఉండేదని మంత్రి గుర్తు చేశారు. అయితే 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజల నిరసన హక్కును కాలరాస్తూ ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్‌ను ఎత్తివేసిందని విమర్శించారు.

తమ నిరసన తెలిపే అవకాశం లేకుండా చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని మంత్రిగారి పేర్కొన్నారు.

కేసీఆర్ బాటలో మోదీ..

తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన అదే విధానాన్ని ఇప్పుడు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి పొంగులేటి విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు, రాజకీయ పార్టీలు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేసేందుకు చారిత్రకంగా ఉపయోగించుకున్న జంతర్‌మంతర్ వంటి నిరసన వేదికలపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు.

కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిరసన వేదికను తొలగిస్తే.. మోదీ ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలకు ఆంక్షలు విధిస్తోందని, ఇద్దరి ఆలోచనా విధానం ఒక్కటేనని మంత్రి మండిపడ్డారు.

ప్రజల సమస్యలను వినకుండా, ప్రతిపక్షాల గొంతును వినిపించకుండా, నిరసనలకు వేదిక లేకుండా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రజల గొంతును అణచివేయాలని చూసిన కేసీఆర్‌కు ఎలాంటి రాజకీయ పరిణామం ఎదురైందో.. అదే పరిస్థితి భవిష్యత్‌లో నరేంద్ర మోదీకి కూడా ఎదురవుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌ను ఎత్తేసిన కేసీఆర్‌కు పట్టిన పరిస్థితి.. జంతర్‌మంతర్‌పై ఆంక్షలు విధిస్తున్న మోదీకి పడుతుంది. ప్రజల గొంతును అణచివేసే ప్రతి పాలకుడికి చివరకు ప్రజల తీర్పే సమాధానం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

నార్సింగి సర్కిల్ -- 126వ వార్డులో "చీశీ దీఱఅ -- చీశీ ుత్ఘీఎవ" పై అవగాహన కార్యక్రమాలు

సైబరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి సర్కిల్ పరిధిలోని 126వ వార్డులో గౌలిదొడ్డి గ్రామంలో ఉదయం 11:30 గంటలకు, వట్టినాగులపల్లి గ్రామంలో మధ్యాహ్నం 12:30 గంటలకు వ్యాపారస్తులకు "చీశీ దీఱఅ -- చీశీ ుత్ఘీఎవ" కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్తను వేర్వేరుగా నిర్వహించడంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక బిన్నులు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.



పరిసరాల పరిశుభ్రతను కాపాడుతూ, చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని వ్యాపారస్తులకు తెలియజేయడం జరిగింది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 13, 2026

బతుకమ్మ మన సంస్కృతికి ప్రతీక

తెలంగాణ ఆత్మగౌరవానికి నిదర్శనం.. పూలనే పూజించే అరుదైన పండుగ

కరీంనగర్ అక్టోబర్ 12 జన తెలంగాణ

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే మైదానంలో గౌతమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బతుకమ్మను ఎత్తుకొని మహిళలతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్నారు. ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలనే బతుకమ్మగా పేర్చి అమ్మవారిగా భావించి పూజించడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకత అన్నారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆడపడుచుల కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించే గొప్ప పండుగ బతుకమ్మ అని వివరించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ బతుకమ్మ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ వేడుకలకు అధికారిక గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఆడపడుచులంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

గౌతమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో.. గౌతమి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గౌతమిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నర్దాసు లక్ష్మణరావు, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, కార్పొరేటర్లు గుగ్గిల్ల జయశ్రీ, నలువాల పుష్పలత రవీందర్, యూసుఫ్ అలీ, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్ ఎడ్ల సరిత, మహిళా నాయకురాళ్లు, పలువురు భారస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో అట్టహాసంగా బతుకమ్మ సంబురాలు

మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ పేర్చి, ఆడిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

మహిళలు, బహుజనుల కోసం పని చేసే తనను ఆశీర్వదించాలని పిలుపు

రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లిస్తానని వెల్లడి

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

తెలంగాణ అస్తిత్వ పతాక బతుకమ్మ వేడుకలు బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ అందరితో పాటలు పాడిస్తూ బతుకమ్మలు పేర్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఈ పండుగ ద్వారా మహిళలను ఒక్కతాటిపైకి తీసుకురావడానికి ఎంతలా కృషి చేశామో వివరించారు. అనంతరం గౌరమ్మకు పూజలు చేసి మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సందడిగా మారింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు

మహిళలు, బహుజనుల కోసం పాటు పడుతున్న తనను ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు.



బతుకమ్మ సంబురాల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలు ఎలా ఉన్నా.. రిజర్వేషన్లు అమలు చేసినా, చేయకున్నా తమ



పార్టీ రిజర్వేషన్లతో సంబంధం లేకుండా 50 శాతం సీట్లను మహిళలకు ఇస్తుందని ప్రకటించారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత పార్టీ ఆఫీస్ లో బతుకమ్మ సంబురాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ప్రపంచంలో ఎవరికీ లేని అత్యంత విశిష్టమైన బతుకమ్మ పండుగ మన తెలంగాణ సొంతమని అన్నారు. ప్రపంచానికి చాటేలా ఈ పండుగను జరుపుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పాటలు నేర్చుకొని భవిష్యత్ తరాలకు అందజేయాలని సూచించారు. బతుకమ్మ పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆరోజు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని గుర్తు చేశారు. గౌరమ్మ తల్లి ఆశీర్వాదంతో తెలంగాణ ఆడబిడ్డలందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

భారత్--జపాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలి :

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

తెలంగాణ-హిరోషిమా మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల్లో సహకారం మరింత పెరగాలి

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతానికి అంతర్జాతీయ శాసనసభల మధ్య పరస్పర సహకారం అవసరం అని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీని జపాన్ హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో జపాన్ దేశానికి చెందిన హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రిఫెక్చరల్ ప్రభుత్వ ప్రతినిధుల బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్, శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసనసభ సెక్రెటరీ ఆర్. తిరుపతి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు.. జపాన్ ప్రతినిధుల బృందానికి తెలంగాణ శాసనసభ తరఫున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా

గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలు పరస్పర విశ్వాసం, గౌరవం, సహకారానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జపాన్ దేశం సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధి, క్రమశిక్షణ, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కూడా సమాచార సాంకేతికత, ఫార్మా, వ్యవసాయం, విద్య, వైద్య రంగాలతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, జపాన్‌లోని హిరోషిమా ప్రాంతం మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా, సాంస్కృతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హిరోషిమా నగరం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని, రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్ర విధ్వంసాన్ని ఎదుర్కొన్నప్పటికీ శాంతి, పునర్నిర్మాణం, అభివృద్ధికి ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.



హిరోషిమా ప్రజలు చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల, శాంతి సందేశం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రపంచంలో శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధి సాధించేందుకు దేశాల మధ్య పరస్పర సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభల పాత్ర ఎంతో కీలకమని, వివిధ దేశాల శాసనసభల మధ్య జరిగే ఇటువంటి సమావేశాలు శాసన ప్రక్రియలు, పరిపాలనా విధానాలు, ప్రజాస్వామ్య విలువలపై పరస్పర అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి జపాన్‌లోని మియోషి నగరంతో ఉన్న సోదర నగర సంబంధాలు ఇరు ప్రాంతాల మధ్య సాంస్కృతిక, సామాజిక అనుబంధానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జపాన్ పెట్టుబడులు మరింత పెరగాలని, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసేందుకు పరస్పర సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అసెంబ్లీని సందర్శించిన జపాన్ ప్రతినిధుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పర్యటన భారత్--జపాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గఆశాభావం వ్యక్తం చేశారు.

భారతదేశం, జపాన్ దేశాల మధ్య చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయని, రెండు దేశాలు ప్రజాస్వామ్య విలువలు, శాంతి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభను జపాన్ హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధులు సందర్శించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. తెలంగాణ, హిరోషిమా ప్రాంతాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలు, విద్య, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, పరిశోధన, పారిశ్రామిక రంగాలకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. జపాన్ దేశానికి చెందిన పారిశ్రామిక సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, దీని ద్వారా రెండు ప్రాంతాల మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాల్లో జపాన్ సాంకేతిక పరిజ్ఞానం, తెలంగాణలోని మానవ వనరులను సమన్వయం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య దేశాల్లో శాసనసభలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా నిలుస్తాయని, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, జవాబుదారీతనం పెంపొందించడంలో శాసనసభల పాత్ర అత్యంత ముఖ్యమైనదని వివరించారు. తెలంగాణ శాసనసభ, హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ మధ్య శాసన విధానాలు, సభా నిర్వహణ, శాసనసభ కమిటీల పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలపై పరస్పర అనుభవాలను పంచుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రెండు ప్రాంతాల శాసనసభల మధ్య ప్రతినిధుల పర్యటనలు, అధ్యయన కార్యక్రమాలు, పరస్పర చర్చలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. జపాన్ దేశం నుంచి క్రమశిక్షణ, సమయపాలన, సాంకేతిక నైపుణ్యం, విపత్తుల నిర్వహణ వంటి అంశాల్లో నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. హిరోషిమా నగరం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు సాగిన ప్రయాణం ప్రపంచానికి గొప్ప సందేశాన్ని అందిస్తోందని, శాంతి, సహనం, మానవత్వం ద్వారా సమాజాలు అభివృద్ధి సాధించగలవని నిరూపించిందని తెలిపారు. తెలంగాణ, జపాన్ మధ్య విద్యార్థులు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణుల పరస్పర మార్పిడి కార్యక్రమాలు పెరగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్-మియోషి నగరాల మధ్య కొనసాగుతున్న సోదర నగర భాగస్వామ్యం ఇరు ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశం కేవలం అధికారిక పర్యటనగా మాత్రమే కాకుండా తెలంగాణ-జపాన్ ప్రాంతాల మధ్య భవిష్యత్తు సహకారానికి బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల తరఫున జపాన్ ప్రతినిధులకు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తూ, ఇరు ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు.

ఎల్‌నినో ప్రభావాలపై రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

సచివాలయం నుంచి రైతు వేదికల ద్వారా రైతులతో నేరుగా అనుసంధానం



ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం లోటు, వ్యవసాయ రంగంపై సంభావ్య ప్రభావాలను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత మంత్రి పాల్గొంటున్నారు. రైతు వేదికల ద్వారా రైతులతో నేరుగా అనుసంధానమై, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు, ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చిస్తున్నారు.

వర్షపాతం పరిస్థితులు, పంటల సాగు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, రైతులకు అవసరమైన వ్యవసాయ సూచనలు, ముందస్తు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమీక్షిస్తున్నారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు తగిన మార్గదర్శకాలు అందిస్తూ, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ప్రధాన కార్యదర్శి సూచించారు

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమ నివేదిక

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

సోమవారం రోజు +ఎవీజ ప్రధాన కార్యాలయంలో కింది అధికారుల సమక్షంలో 'ప్రజావాణి' ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించబడింది:
అదనపు కమిషనర్ (పరిపాలన), +ఎవీజ
అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (విజిలెన్స్), +ఎవీజ
అదనపు కమిషనర్ (ఆరోగ్యం మరియు పారిశుధ్యం), +ఎవీజ
అదనపు కమిషనర్ (ఖజణ ఉ ఎస్టేట్స్), +ఎవీజ
చీఫ్ సిటీ ప్లానర్, +ఎవీజ
చీఫ్ ఇంజనీర్, +ఎవీజ
డైరెక్టర్ (ఖదీణ), +ఎవీజ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), +ఎవీజ
చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, +ఎవీజ
అదనపు చీఫ్ సిటీ ప్లానర్లు, +ఎవీజ
ఎస్టేట్ ఆఫీసర్, +ఎవీజ
పర్సనల్ ఆఫీసర్, +ఎవీజ
చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, +ఎవీజ
భూ సేకరణ విభాగం, +ఎవీజ
జోన్ల వారీగా స్వీకరించిన ఫిర్యాదులు:
షంషాబాద్ జోన్: 03
రాజేంద్రనగర్ జోన్: 03
చార్మినార్ జోన్: 02
గోల్కొండ జోన్: 06
ఖైరతాబాద్ జోన్: 02
సికింద్రాబాద్ జోన్: 11
ప్రధాన కార్యాలయం: 31
మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు: 58

జలమండలి పేరుతో ప్రచారంలో ఉన్న సందేశం అవాస్తవం

హైదరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

నవంబర్ చివరికి రిజర్వాయర్లు ఎండిపోతాయన్న వాదనకు అధికారిక ఆధారం లేదు

ఎల్‌నినో ప్రభావం, రాబోయే కరవు కారణంగా నవంబర్ చివరి నాటికి రిజర్వాయర్లు ఎండిపోతాయని, హైదరాబాద్‌లో నీటి సరఫరా పరిమితం అవుతుందని లేదా నిలిచిపోతుందని పేర్కొంటూ వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న సందేశాన్ని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) జారీ చేయలేదు.

రిజర్వాయర్లలో నీటి నిల్వలు, సరఫరా పరిస్థితులపై ఆ సందేశంలో పేర్కొన్న సమాచారం అధికారికం కాదు. జలమండలి పేరుతో వచ్చే నిర్ధారణలేని సందేశాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. నీటి సరఫరా, పొదుపుపై సూచనలు జలమండలి అధికారిక ప్రకటనలు, సమాచార మార్గాల ద్వారానే తెలుసుకోవాలి. నీటిని బాధ్యతగా వినియోగించి పొదుపు చేయాలని జలమండలి ప్రజలను కోరుతోంది.

పలు సమస్యలపై కాలనీ ప్రతినిధులతో చర్చ



సైబరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ

నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నాంపూర్ డివిజన్ లోని ొ= కాలనీ యందు కమీషనర్ సైబరాబాద్ గారి ఆదేశాల మేరకు డిప్యూటీ కమీషనర్ +. లక్ష్మా రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శీఅవ ఱుఎ శీఅవ ఔుతీఽ కార్యక్రమంలో భాగంగా కాలనీ లో పర్యటించి పలు సమస్యలపై కాలనీ ప్రతినిధులతో చర్చించటం జరిగింది.

సుల్తాన్‌పల్లిలో అనాథాశ్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

సైబరాబాద్ అక్టోబర్ 12 జన తెలంగాణ



శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లిలో ఉన్న వృద్ధాశ్రమ ప్రాంగణంలో సేవా భారతి ఫౌండేషన్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన అనాథాశ్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం రోజు లాంఛనంగా ప్రారంభించారు.

సుమారు 20 మంది అనాథ చిన్నారులకు ఆశ్రయం వసతి కల్పించే ఉద్దేశ్యంతో ఈ ఆశ్రమాన్ని నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం అక్టోబర్ 13, 2026

"క్రేజీ కల్యాణం" ఒక హానెస్ట్ ఎంటర్ టైనర్, దసరా పండుగకు గన్ షాట్ హిట్ అవుతుంది - ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ లో 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ

జన తెలంగాణ సినిమా

'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ నెల 16న "క్రేజీ కల్యాణం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, బన్నీ వాస్, డైరెక్టర్ నందినీరెడ్డి ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

ప్రొడ్యూసర్ బన్నీ వాస్ మాట్లాడుతూ - నేను "క్రేజీ కల్యాణం" సినిమా చూశాను చాలా ఎంటర్ టైన్ చేసింది. ఈ పండుగకు ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ ఈ సినిమా చూస్తూ ఎంజాయ్ చేస్తారు. నరేష్, తరుణ్ భాస్కర్ తమ పర్ ఫార్మెన్స్ తో ఇరగదీశారు. ఈ సినిమా చూసి బయటకు వచ్చే ప్రేక్షకులకు ఇంటర్వెల్ సీన్ బాగా గుర్తుండిపోతుంది. అనుపమ అద్భుతంగా నటించింది. కేరళ నుంచి వచ్చి తెలుగు నేర్చుకుని తెలంగాణ యాసలో మెప్పించిన హీరోయిన్స్ లో సాయి పల్లవి తర్వాత అనుపమ ఉంటారు. ప్రొడ్యూసర్ జగన్ మోహన్ ప్యాషన్ తో ఈ సినిమా నిర్మించారు. సురేష్ బొబ్బిలి తెలంగాణ నుంచి వచ్చిన టెక్నీషియన్స్ లో ఆణిముత్యం. ఈ సినిమా మంచి విజయం సాధించి టీమ్ అందరికీ పేరు తీసుకురావాలి. అన్నారు.

ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ - ఈ ఈవెంట్ కోసం చెన్నై నుంచి వచ్చాను. ప్రొడ్యూసర్ జగన్ మోహన్ ఈ సినిమా చేస్తున్నప్పటి నుంచి ఈ మూవీ గురించి చెప్పాడు. మా బన్నీవాస్ చెప్పినట్లు ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది. ఈ పండక్కి వస్తున్న పెద్ద సినిమాలతో పాటు ఈ సినిమా కూడా మంచి విజయం సాధించాలి. పెద్ద వాటితో పాటు చిన్న చిత్రాలు ఆదరణ పొందినప్పుడే ఇండస్ట్రీ కళకళలాడుతుంది. మొదటి సినిమా రిలీజ్ టైమ్ డైరెక్టర్ కు ఎంత టెన్షన్ ఉంటుందో తెలుసు. బద్రప్ప ఈ సినిమా టీజర్, ట్రైలర్ చూపించాడు. మంచి సినిమా చేశాడనే ఇంప్రెషన్ కలిగింది. అనుపమ తెలుగు నేర్చుకుని మా శతమానం భవతి సినిమాలోనే డబ్బింగ్ చెప్పుకుంది. ఆమె ఇప్పుడు తెలంగాణ యాసలో ఆకట్టుకునేలా నటించింది. రాజ్ వెడ్స్ రాంబాయి రిలీజ్ తర్వాత అఖిల్ రాజ్ ను పిలిచి మాట్లాడాను. అతనికి మంచి ఫ్యూచర్ ఉంది. తరుణ్ భాస్కర్ నటుడిగా, దర్శకుడిగా ఆకట్టుకుంటున్నారు. నరేష్ ఎవర్ గ్రీన్ యాక్టర్. ఆయన తన నటనతో ఏడిపించగలడు, నవ్వించగలడు. సురేష్ బొబ్బిలి మా బలగం సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేశాడు. మా దేత్తడి సినిమాను కూడా మ్యూజికల్ గా హిట్ చేయబోతున్నాడు. ఈ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ - ఈ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. ఈ పండక్కి రెండు పెద్ద సినిమాలతో పాటు టపాకాయ్ లాంటి క్రేజీ కల్యాణం కూడా రిలీజ్ అవుతోంది. ఈ సినిమాను మీరు ఎంతగా ఎంజాయ్ చేయబోతున్నారో ట్రైలర్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటేనే తెలుస్తోంది. తరుణ్ భాస్కర్ గురించి లాస్ట్ ఈవెంట్ లో నేను మాట్లాడలేదు. ఆయన ఏడాదికో సినిమా డైరెక్టర్ గా చేయాలనేది నా సలహా. మన తెలుగు వారికి సినిమా అంటే పిచ్చి. అందుకే కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తుంటారు. జగన్ మోహన్ చాలా మంచి వ్యక్తి. సినిమాల ప్రొడక్షన్ వద్దు అని చెబుతూ ఉంటాను. కానీ ఆయన ప్యాషన్ తో మూవీస్ చేస్తున్నారు. ఈ సినిమా ఆయనకు పెద్ద సక్సెస్ ఇవ్వాలి. అలాగే ఈ చిత్రానికి నాలుగు ఫిల్లర్స్ లా నిలబడ్డారు నరేష్ అనుపమ, అఖిల్ రాజ్, తరుణ్ భాస్కర్. వీళ్లు ఇంత బాగా నటించారంటే డైరెక్టర్ బద్రప్ప విజన్ కనిపిస్తోంది. క్రేజీ కల్యాణం సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అఖిల్ సాయి మాట్లాడుతూ - మా సినిమాకు ప్రతి ఆర్టిస్ట్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. మా ప్రొడ్యూసర్ గారు ఈ సినిమా ప్రతి ఆడియెన్ కు రీచ్ కావాలని మంచి ప్రమోషన్ చేయిస్తున్నారు. మా చిత్రంతో ఆడియెన్స్ తో పాటు క్రిటిక్స్ ను పక్కా సంతృప్తి పరచబోతున్నాం. అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ - నేను వర్క్ చేసిన చిత్రాల్లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీ క్రేజీ కల్యాణం అవుతుందని చెప్పగలను. ఈ సినిమాకు ఈ దసరా సెలవుల్లో ప్రేక్షకులు కుటుంబాలతో కలిసి థియేటర్స్ కు వస్తారు. పెద్ద ఎత్తున ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. మా టీమ్ అంతా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొట్టబోతున్నాం. ఈ సినిమాకు రిలీజ్ రోజు నుంచి థియేటర్స్ దగ్గర హౌస్ ఫుల్ బోర్డ్స్ కనిపిస్తాయి. అన్నారు.

డైరెక్టర్ బద్రప్ప గాజుల మాట్లాడుతూ - మా మూవీ టీజర్ ను నందినీరెడ్డి గారు రిలీజ్ చేశారు. అప్పటి నుంచి పాజిటివ్ వైబ్ స్టార్ట్ అయ్యింది. ట్రైలర్ చూపించేందుకు దిల్ రాజు గారి ఆఫీస్ కు వెళ్లాను.



ఒక దేవాలయంలా అనిపించింది. ఎన్నో గొప్ప సినిమాలు ఆ ఆఫీస్ నుంచి బయటకు వచ్చాయి. నేను కాలేజ్ చదివే రోజుల్లో మా క్లాస్ మేట్స్ అమ్మాయిలకు పెళ్లిల్లు చేసేవారు. వారి క్లాస్ మేట్స్ పెళ్లికి అతిథుల్లా వస్తే ఆ అమ్మాయి మాత్రం పెళ్లి కూతురిగా కనిపించేది. ఆ అమ్మాయిలకు కూడా తమ జీవితంలో ఏదో సాధించాలనే కోరికలు ఉంటాయి. కానీ అవన్నీ మనసులోనే ఉంచుకుని పెద్దల మాట మీద పెళ్లికి ఒప్పుకుంటారు. అలాంటి అమ్మాయి మనసులో కలిగే భావాలు ఏంటి అనే ఆలోచనే ఈ కథకు స్ఫూర్తి. మనం ఎన్ని కథలు రాసుకున్నా ప్రొడ్యూసర్ కు ఆ టేస్ట్ ఉండాలి. మా జగన్ మోహన్ అన్న నన్ను ఎంతో సపోర్ట్ చేశారు. తన కూతురు పెళ్లి జరిపించినంత ఘనంగా ఈ సినిమా నిర్మించారు. మా మూవీ రిలీజ్ కు సపోర్ట్ చేసేందుకు ముందుకొచ్చిన బన్నీ వాస్ గారికి థ్యాంక్స్. ఈ చిత్రానికి హీరో నరేష్ గారు. తరుణ్ భాస్కర్ గారితో వర్క్ చేయడాన్ని ఎంజాయ్ చేశాను. అనుపమ హుషారు పిల్ల. ఈ క్యారెక్టర్ కు బాగా సరిపోయింది. తన క్యారెక్టర్ లో సూపర్బ్ గా పర్ ఫార్మ్ చేసింది. అఖిల్ రాజ్ రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందే మా మూవీలో భాగమయ్యారు. సురేష్ బొబ్బిలి సంగీతం మా సినిమాకు ఆకర్షణగా నిలుస్తుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ - మా డైరెక్టర్ బద్రప్ప ఒక సోదరుడిలా నాతో చాలా కాలంగా ట్రావెల్ అవుతున్నారు. ఈ సినిమాకు మంచి కథ, మంచి ఆర్టిస్టులు..ఇలా ప్రతీది ఒక అదృష్టంలా కుదిరింది. నరేష్ అనుపమ, తరుణ్ భాస్కర్, అఖిల్..ఇలా కథ ప్రతి ఒక్కరూ కథ విన్న వెంటనే సినిమా చేసేందుకు ముందుకొచ్చారు. ఇంటికి తండ్రి ఎలా పెద్ద దిక్కుగా ఉంటారో మా సినిమాకు నరేష్ గారు అలా పెద్ద దిక్కుగా నిలబడ్డారు. నరేష్ గారు ఈ సినిమాకు ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను. అనుపమ ప్రాణం పెట్టి నటించారు. ఇందరు పేరున్న వాళ్లు మా మూవీలో నటించారంటే నేను ప్రొడ్యూసర్ గా లక్కీగా ఫీలవుతున్నా. సినిమా చూశాక మీరంతా నేను లక్కీ ప్రొడ్యూసర్ అనుకుంటారు. అఖిల్ రాజ్ ను విందు భోజనం సినిమాతో నేను హీరోగా లాంఛ్ చేశా. సినిమా కోసం చాలా కష్టపడేతత్వం ఉన్న హీరో అఖిల్ రాజ్. మా సినిమాకు సపోర్ట్ చేస్తున్న దిల్ రాజు గారికి, బన్నీ వాస్ గారికి, నందినీరెడ్డి గారికి థ్యాంక్స్. అన్నారు.

హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ - మా టీజర్ రిలీజ్ చేసిన తర్వాత ఎలాంటి పాజిటివ్ ఎనర్జీ వచ్చిందో ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ కు కూడా అలాంటి ఫీల్ కలుగుతోంది. మా మూవీ ట్రైలర్ కు మీరు ఇస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఈ నెల 16న మా మూవీ థియేటర్స్ లో గట్టి సౌండ్ చేయబోతోంది. ప్రేక్షకులంతా మా సినిమా చూస్తూ ఎంజాయ్ చేస్తారు. మీరంతా తప్పకుండా మా మూవీ చూసేందుకు థియేటర్స్ కు రావాలని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ - ఈ సినిమాలో బాలరాజు అనే పాత్రలో నటించాను. ఈ పాత్రలో నటించేందుకు మీలో చాలా మంది స్ఫూర్తిగా నిలుస్తారు. ఈ సినిమాలో నేను నటించాను అనేకంటే నటించాల్సివచ్చింది అని చెప్పాలి. ఈ సినిమాలో నటించడం సంతోషాన్నిచ్చింది. బాలరాజు చాలా అమాయకుడు. అతనికి లెక్కలు రావు. 30, 60, 90 మాత్రమే తెలుసు. బావిలో కప్పలా ఉంటే ఇతరుల్ని చూసి గ్లాసులో ఐసులా కరిగిపోవాలనుకుంటాడు బాలరాజు. నా క్యారెక్టర్ ను మీరు థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ - క్రేజీ కల్యాణం సినిమాలో నటించడం చాలా హ్యాపీగా ఉంది. నాకు బాగా నచ్చిన స్క్రిప్ట్ ఇది. ఈ కథ విన్న తర్వాత ఇలాంటి కథలో నేను భాగమవ్వాలని అనుకున్నాను. శతమానం భవతి తర్వాత అలాంటి సినిమా ఎప్పుడు చేస్తున్నారు అని అడిగేవారు. వారికి నా ఆన్సర్ ఈ సినిమా. ఆల్రెడీ మేము పండుగలా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. యాక్టెస్ గా మంచి సంతృప్తిని మిగిల్చిన చిత్రమిది. ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్ తో ఆకట్టుకునే మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా క్రేజీ కల్యాణం మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నేను తెలంగాణ యాసలో బాగా మాట్లాడనంటే కారణం మా డైరెక్టర్ బద్రప్ప. సినిమా ఔట్ పుట్ చూశాక మాలో కాన్ఫిడెన్స్ బాగా పెరిగింది. స్క్రిప్ట్ చెప్పినదాని కంటే డైరెక్టర్ బద్రప్ప బాగా రూపొందించారు. మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని నమ్ముతున్నా. సినిమాను కూడా ట్రైలర్ లాగే బాగా ఎంజాయ్ చేస్తారు. మా మూవీ ఈ నెల 16న రిలీజ్ కు వస్తోంది. తప్పకుండా మీ ఫ్యామిలీస్ తో కలిసి థియేటర్స్ కు వెళ్లండి. పండుగ ఉత్సాహాన్ని మా సినిమా రెట్టింపు చేయబోతోంది. అన్నారు.

'నవరసరాయ' డా.నరేష్ విజయ కృష్ణ మాట్లాడుతూ - క్రేజీ కల్యాణం సినిమా ఒక హానెస్ట్, ఆర్గానిక్ ఎంటర్ టైనర్. ఈ దసరా పండుగకు గన్ షాట్ లా హిట్ కాబోతోంది. మా సినిమాను ప్రీమియర్స్ నుంచే సెలబ్రేట్ చేసుకోబోతున్నాం. తెలంగాణతో పాటు ఏపీలోనూ ప్రేక్షకులతో కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. తెలంగాణ నేపథ్యంతో తెరకెక్కినా యూనివర్సల్ ఎమోషన్స్ ఉన్న సినిమా ఇది. హిందీలో రీమేక్ చేసినా ఆదరణ పొందే కంటెంట్ ఈ సినిమాలో ఉంది. నేను 300 చిత్రాల్లో నటించినా ఇది నా బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఉన్న సినిమా అని చెప్పగలను. నేను వర్క్ చేసిన ప్రొడ్యూసర్స్ లో జగన్ మోహన్ మోస్ట్ ప్యాషనేట్. డే 1 నుంచి మమ్మల్ని ఎంతో బాగా చూసుకున్నారు. అనుపమ తన నటనతో ఆకట్టుకుంటుంది. ఫన్, ఎమోషన్, లవ్, మ్యూజిక్ ఉన్న రోలర్ కోస్టర్ సినిమా ఇది. నేను, తరుణ్, అఖిల్, అనుపమ చేసిన క్యారెక్టర్స్ ను ప్రేక్షకులు బాగా ఇష్టపడతారు. బద్రప్ప టాలీవుడ్ కు మరో టాలెంటెడ్ రైటర్, డైరెక్టర్ గా పరిచయం కాబోతున్నాడు. అన్నారు.

నటీనటులు - 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు

టెక్నికల్ టీమ్

కాస్ట్యూమ్ డిజైనర్ - జె.గాయత్రి దేవి
ఆర్ట్ డైరెక్టర్ - సాయి కదిర
ప్రొడక్షన్ డిజైనర్ - శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - అఖిల్ సాయి శ్రీమూర్తి
కొరియోగ్రాఫర్ - ఈశ్వర్ పెంటి
యాక్షన్ - డ్రాగన్ ప్రకాష్
లిరిక్స్ - గోరటి వెంకన్న, చైతన్య ప్రసాద్, కాసర్ల శ్యామ్
ఎడిటర్ - శ్రావణ్ కటికనేని
డీవోపీ - శ్యామ్ దూపాటి
మ్యూజిక్ - సురేష్ బొబ్బిలి
స్క్రీన్ ప్లే - శ్రీనివాస రవీంద్ర (ఎంఎస్ఆర్)
పీఆర్ఓ - సురేష్ (ఎస్ కె మీడియా)
ప్రొడ్యూసర్ - బూసం జగన్ మోహన్ రెడ్డి
స్టోరీ, స్క్రీన్ ప్లే , డైలాగ్స్, డైరెక్షన్ - బద్రప్ప గాజుల

"క్రేజీ కల్యాణం" ఫన్, ఎమోషన్ తో సాగే మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్, నేను చేసిన 6 నిమిషాల నవరసాల సీన్ ఈ సినిమాకు హైలైట్ గా నిలుస్తుంది - 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ

జన తెలంగాణ సినిమా

'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈ నెల 16న "క్రేజీ కల్యాణం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ.

- ఈ రోజు మన తెలుగు సినిమా ప్రపంచ సినిమాతో పోటీ పడాల్సివస్తోంది. ప్రేక్షకుల్ని ఒప్పించి థియేటర్స్ దాకా తీసుకురావడం గగనమైపోయింది. సక్సెస్ ఫెయిల్యూర్స్ ఎప్పుడూ ఉంటాయి. మనకున్న సక్సెస్ రేట్ చాలా తక్కువ. బాలీవుడ్ లో రాజేష్ ఖన్నా సినిమా నుంచి అమితాబ్ సినిమాలు...అలా ఒక ట్రెండ్ కొనసాగుతూ వచ్చింది. తెలుగులో కూడా ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణగారు, చిరంజీవి..ఇలా మన దగ్గరా మూవీ జర్నీ మారుతూ వచ్చింది. సర్కిల్ లా సినిమా జానర్స్ మారినట్లు ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ ట్రెండ్ నడుస్తోంది. జెన్యూన్ గా హానెస్ట్ గా ఒక ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చేస్తే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. సింగీతం, మా ఇంటి బంగారం లాంటి సినిమాలే ఇందుకు నిదర్శనం. అదే క్రమంలో క్రేజీ కల్యాణం సినిమా మన ముందుకు రాబోతోంది. ఇది హానెస్ట్ ఎంటర్ టైనర్. బద్రప్ప ఈ తరం దర్శకుడు, జగన్ మోహన్ రెడ్డి ఈ తరం నిర్మాత. ఎంతో ప్యాషన్ తో ఈ సినిమాను రూపొందించారు. దసరా పండుగ తెలుగు ప్రజలకు పెద్ద పండుగ. ఈ పండుగకు క్రేజీ కల్యాణం సినిమాను థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు.

- క్రేజీ కల్యాణం సినిమా నాలుగు స్తంభాలాట లాంటిది నేను, తరుణ్ భాస్కర్, అనుపమ, అఖిల్.. ఈ నలుగురి క్యారెక్టర్స్ నాలుగు ఫిల్లర్స్ లాంటివి. అందులో నా పాత్రకు ఇంకొంత ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. గతంలో హాలీవుడ్ లో ఇలాంటి సినిమాలు వచ్చేవి. ఒక మెయిన్ క్యారెక్టర్ ఆ పాత్ర చుట్టూ మరికొన్ని పాత్రలు ఉంటాయి. నా పాత్ర ఈ సినిమాకు హీరో అంటే..హీరోయిజంకు ఇప్పుడు అర్థం మారిపోయింది. పాటలు, ఫైట్స్, రొమాన్స్ చేస్తేనే హీరో కాదు. కథకు లీడ్ తీసుకుని మెప్పించే పాత్రే హీరో. ఒక ఊరిలో మధ్య తరగతి కుటుంబంలో జరిగే కథ ఇది. తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య జరిగే ఎమోషనల్ స్ట్రగుల్ ఈ మూవీలో ప్రధానాంశం. ఈ ఎమోషన్ కు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. ఈ కథకు నాలుగు ప్రధాన పాత్రల్లో సరైన నటీనటులు కుదిరారు. వాళ్లలో ఎవరు లేకున్నా ఈ సినిమా స్ట్రెంత్ పదిశాతం తగ్గిపోయేది.

- డైరెక్టర్ బద్రప్పను నేను కె విశ్వనాథ్ గారితో పోల్చాను. ఎందుకంటే ఆయన తన సినిమాల్లో నేటివిటీకి దూరంగా వెళ్లకుండా కొత్త దారిలో కథ చెబుతూ పాత్రలకు ఒక కొత్త అర్థాన్నిస్తూ సినిమా రూపొందిస్తారు. ఆ పాత్రలకు ఒక మంచి ముగింపు ఇస్తారు. బద్రప్ప కూడా క్రేజీ కల్యాణం సినిమాను అలాగే డీల్ చేశాడు. కె విశ్వనాథ్ గారి సినిమాల్లోని ఎమోషన్ ను ఈ చిత్రంలో బద్రప్ప తీసుకొచ్చారు. అందుకే ధైర్యంగా బద్రప్పను కె విశ్వనాథ్ గారితో పోల్చాను. క్రేజీ కల్యాణం లాంటి సినిమాలు అరుదుగా వస్తుంటాయి. నా పాత్రలో ఎమోషన్ తో పాటు ఫన్ ఉంటుంది. తరుణ్ భాస్కర్ చేసిన బాలరాజు పాత్ర ప్రతి ఊరిలో ఉంటుంది. అతనికి ఒక మెమొరబుల్ క్యారెక్టర్ ఇది అనుకోవచ్చు. ఊరిలో ఉండే ప్రతి మిడిల్ క్లాస్ అమ్మాయిని అనుపమ పాత్ర ప్రతిబింబిస్తుంది.అలాగే అఖిల్ మంచి రోల్ చేశాడు.

- ఈ దసరా పండక్కి వచ్చే చిత్రాల్లో మంచి ఫన్, ఎమోషన్ ఉన్న ఫ్యామిలీ ఎంటర్ టైనర్ క్రేజీ కల్యాణం. దసరా పండక్కి ఈ సినిమాను ఫ్యామిలీస్ తో కలిసి బాగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో రక్తపాతాలు లేవు ఉన్నదంతా ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్ మాత్రమే. మా సినిమా టీజర్, ట్రైలర్ ను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. సినిమాకు కూడా అలాంటి సక్సెస్ అందిస్తారని ఆశిస్తున్నాం. పండుగకు వచ్చే అన్ని సినిమాలు బాగుండాలి. డైరెక్టర్ బద్రప్ప ఈ కథను రెండు గంటల సేపు సీన్ టు సీన్ డీటెయిల్డ్ గా నెరేషన్ ఇచ్చాడు. ఆయన కథ చెబుతున్నప్పుడే అందులోని ఎమోషన్, ఫన్ ను బాగా ఎంజాయ్ చేశాను. ఈ సినిమాలో నేను నవరసాలు పండిస్తూ 350 క్యారెక్టర్స్ మధ్య 9 మంది క్యారెక్టర్స్ తో ఒక్కొక్కరితో ఒక్కో ఎమోషన్ తో డైలాగ్స్ చెప్పే దాదాపు 6 నిమిషాల లెంగ్తీ సీన్ ఒకటి ఉంటుంది. ఆ సీన్ చేయడానికి మొదట భయపడ్డాను. ఎక్కడా రిఫరెన్స్ కూడా లేదు. బద్రప్పతో ఈ విషయం చెబితే నవరసాల సీన్ కు మీరే రిఫరెన్స్ అన్నాడు. సింగిల్ టేక్ లో ఆ లెంగ్తీ సీన్ చేశాను. అందుకే ఈ సినిమాలో నా నవరసరాయ టైటిల్ ను ఫస్ట్ టైమ్



వాడుతున్నాం.

- నేను అన్ని యాసల్లో నటించాను. తెలంగాణ యాసలో మా డైరెక్టర్ బద్రప్ప ఎక్స్ పర్ట్. ఈ సినిమాకు నాలుగైదు రోజులు డబ్బింగ్ చెప్పాను. ఈ సినిమాలోని ఎమోషన్ కు తగినట్లు రావాలని నిలబడి డబ్బింగ్ చెప్పాను. ఈ మూవీ స్క్రిప్ట్ నుంచి ట్రావెల్ చేస్తున్నా కాబట్టి నాకు మూవీ సక్సెస్ మీద కాన్ఫిడెన్స్ ఉంది. ఆ మాటే ప్రచార కార్యక్రమాల్లో చెబుతున్నాను. మా ప్రొడ్యూసర్ జగన్ మోహన్ కు సినిమా మీద చాలా ప్యాషన్. అందుకే ఈ రోజు మా సినిమాను ఈ రేంజ్ లో ప్రమోట్ చేస్తున్నారు. ఆయన ఈ ఇండస్ట్రీలో చాలాకాలం ప్రొడ్యూసర్ గా ఉండిపోతారు. ఫాదర్ అండ్ డాటర్ ఎమోషన్ యూనివర్సల్, ఎవర్ గ్రీన్. ఆ ఎమోషన్ ను మా మూవీలో చూస్తారు.

- నేను క్యారెక్టర్ నచ్చితేనే సినిమా చేస్తాను. పాన్ ఇండియా ఆఫర్స్ వచ్చాయి. కొన్ని నేను చేయలేదు. నాకు చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా లేదు. క్యారెక్టర్ బాగుంటే ఏదైనా చేస్తాను. ఈ రోజు కొత్త దర్శకులు ఎంతోమంది నా దగ్గరకు వచ్చి కథలు చెబుతున్నారు. క్రేజీ కల్యాణం కథ కూడా బద్రప్ప నాకే మొదట కథ చెప్పాడు. నేను ఓకే అన్న తర్వాత సినిమాకు ప్లాన్ చేసుకున్నాడు. ఈ యంగ్ ఫిలింమేకర్స్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని, గౌరవాన్ని నిలబెట్టుకునేలా కష్టపడతాను.

"రణబాలి" జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలను కలిసిన తమిళనాడు సీఎం, థళపతి విజయ్



జన తెలంగాణ సినిమా

తమ చిత్రం ఝఱుఝుశ్రీఱ విడుదలకు ముందు స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తమిళనాడు ముఖ్యమంత్రి, థళపతి విజయ్‌ను కలిశారు. ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ సీఎం విజయ్ ఈ జంటకు ఆత్మీయ స్వాగతం పలికి, వారితో కొంత సమయం గడిపారు.

ఈ సమావేశంలో సినిమా, జీవితం, ప్రపంచానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను ముగ్గురూ పంచుకున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలతో సీఎం విజయ్ సమావేశమైన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

ఈ ప్రత్యేకమైన భేటీపై హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

విజయ్ దేవరకొండ స్పందిస్తూ..

"థళపతి, సీఎం విజయ్ గారితో ఎంతో అందమైన సమయాన్ని గడిపాను. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆయన మమ్మల్ని ఎంతో ఆత్మీయంగా ఆహ్వానించి, తన ప్రేమను పంచుకున్నారు. జీవితం, పని, ప్రపంచం గురించి ఎన్నో వ్యక్తిగత విషయాలను మాతో పంచుకున్నారు. ఆయనను ఒక్కసారి కలిసినప్పుడే మరింత అభిమానించే వ్యక్తిగా మారిపోయారు.

థ్యాంక్యూ విజయ్ సార్!" అని విజయ్ దేవరకొండ తన సంతోషాన్ని పంచుకున్నారు.

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన చఝఱుఝుశ్రీఱ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775